www.peoplesnews.in

పీపుల్స్ న్యూస్

హైదరాబాద్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 172 ఆదివారం, నవంబర్ 08, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



పాఠకులకు ప్రకటనకర్తలు
శ్రేయోభిలాషులకు

దీపావళి
శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయం
సెలవు కావున సోమవారం పత్రిక వెలబడదు.
తిరిగి పునర్ దర్శనం మంగళవారం

పాలమూరు అభివృద్ధికి అడ్డుపడింది కేసీఆర్ పాలనే!



● జైలు భయంతోనే కాళేశ్వరంపై సీబీఐ విచారణలో జాప్యం ● అందుకే మోడీ ముందు కేసీఆర్ మోకరిల్లారు ● హైదరాబాద్ నుంచి లగచర్లకు బారులు తీరేలా తీర్చిదిద్దుతా ● విద్య, వైద్యం, ఉపాధి కోసం కొడంగల్ బాట పట్టాలి: కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి ● హకీంపేటలో మంత్రులతో కలిసి రైతు మేళా ప్రారంభం

రంగారెడ్డి,నవంబర్ 7 : ప్రాణహితచేవెళ్ల సాగునీటి ప్రాజెక్టుకు నాటి కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా కల్పిస్తామని చెప్పినా, కేసీఆర్ తన నియంతృత్వ ధోరణితో ప్రాజెక్టు పేరు, ఊరు మార్చి కాళేశ్వరం నిర్మించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ ప్రాజెక్టు నుంచి చుక్కనీరు కూడా అందించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగకుండా కేసీఆర్ ఢిల్లీలో ప్రధాని మోడీ ముందు మోకరిల్లి జాప్యం చేయిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ పేరెత్తితే మామ, అల్లుడికి వణుకు పుడుతోందని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

కొడంగల్ ఎత్తిపోతల టెండర్లలో భారీ దోపిడీ!

● మంత్రి పొంగులేటి కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చేలా టెండర్ల ప్రక్రియ
● రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిన ప్రాజెక్టు వ్యయం
● చుక్కనీరు అందకముందే ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 7 : కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ వ్యవహారంపై ఆయన శనివారం సామాజిక మాధ్యమం వేదికగా స్పందించారు. కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం టెండర్లు పిలవగా, మంత్రి పొంగులేటికి చెందిన సొంత కంపెనీ కూడా వాటిలో పాల్గొన్నదని ఆరోపించారు. నామమాత్రపు కంపెనీలతో టెండర్ల ప్రక్రియటెండర్లలో పాల్గొన్న మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్న నామమాత్రపు సంస్థలుగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. చివరకు ఒక్క కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం మిగతా2లో...

బీజేపీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టం

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలు బలహీనపడ్డాయి
'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంపై సోనియాగాంధీ ఇంటర్వ్యూ



న్యూఢిల్లీ,నవంబర్ 7 : బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలన వల్ల దేశ సామాజిక స్వరూపం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలకు తీవ్ర నష్టం జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ అన్నారు. తన జీవిత కథ ఆధారంగా రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం సందర్భంగా 'ది హిందూ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలను వెల్లడించారు.గత 12 ఏళ్లలో మిగతా2లో...

నేడు, రేపు కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వర్షాలు

పలు జిల్లాల్లో ఉరుములు,
మెరుపులతో కూడిన వర్ష సూచన



రష్యాతో ట్రంప్ రహస్య చర్చలు

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా ప్రయత్నాలు



వాషింగ్టన్,నవంబర్ 7 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేక ప్రతినిధి కిరిల్ దిమిత్రేవ్‌తో రహస్యంగా సమావేశమయ్యారు. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి త్వరలోనే శాంతి ఒప్పందం కుదిరే అవకాశం మిగతా2లో...

4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు

నేడు కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
చేతుల మీదుగా పంపిణీ ప్రారంభం



హైదరాబాద్,నవంబర్ 7 : దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి ఆదివారం కొడంగల్‌లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు సీఎం స్వయంగా మిగతా2లో...

దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి శుభాకాంక్షలు

సైనికులతో కలిసి పండుగ జరుపుకుంటా...



తెలుగు రాష్ట్రాల ప్రజలకు సీఎంల దీపావళి శుభాకాంక్షలు

- ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి: చంద్రబాబు, రేవంత్‌రెడ్డి



దీపావళి పండుగపై ధరల భారం!

నెయ్యి, వెన్న నుంచి డ్రైఫ్రూట్స్ వరకు
భారీగా పెరిగిన ధరలు
70 శాతం వరకు పెరిగిన పిస్తా ధరలు.. 15 శాతం
పెరిగిన మిఠాయిల తయారీ వ్యయం



సిద్దిపేట అభివృద్ధి పనులపై హరీశ్‌రావు నిలదీత

- వెటర్నరీ కళాశాల తరలింపుపై ఆగ్రహం..
నిలిచిపోయిన ప్రాజెక్టులపై ప్రభుత్వానికి ప్రశ్నలు



సిద్దిపేట,నవంబర్ 7 : సిద్దిపేట జిల్లాలో గత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. శేఖర్‌రావుపేటలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు సంధించారు. కొడంగల్‌లో అభివృద్ధి పనులపై ప్రస్తావనగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొడంగల్‌లో రెండు 50 పడకల ఆస్పత్రులు, ఫైర్‌స్టేషన్, తండాలకు మిగతా2లో...

పాలమూరు అభివృద్ధికి అడ్డుపడింది కేసీఆర్ పాలనే!

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేటలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మేళాలో సీఎం రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, శ్రీహరితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆశించి 2009లో కేసీఆర్‌ను ఈ ప్రాంతం నుంచి పార్లమెంట్‌కు పంపించారని గుర్తుచేశారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మక్తల్‌కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తవుతాయని ప్రజలు ఆశించారని తెలిపారు. కానీ కేసీఆర్ పదేండ్ల పాలనలో పాలమూరు జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి రైల్వే లైన్, సిమెంట్ ఫ్యాక్టరీలు, సాగు, తాగునీటి సౌకర్యాలను కూడా కల్పించలేదన్నారు. తమ ప్రభుత్వంలో మక్తల్‌నారాయణపేట ఎత్తిపోతల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.గతంలో రైతులకు ఎకరానికి రూ.2 లక్షల పరిహారం కూడా ఇవ్వలేదని, మంత్రి శ్రీహరి రైతులకు ఎకరానికి రూ.20 లక్షల పరిహారం ఇప్పించారని పేర్కొన్నారు. కొడంగల్‌ను విద్య, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, హైదరాబాద్ విమానాశ్రయం నుంచి లగచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు అభివృద్ధి విస్తరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాండూరు కంది పప్పును ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ప్రాంతాన్ని అభివృద్ధి చేసి స్థానిక రైతుల పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లే ప్రస్తుతం కరువు పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించలేకపోతున్నామని సీఎం అన్నారు. మేడిగడ్డ కూలిపోవడానికి గత ప్రభుత్వ పెద్దల కమీషన్ల కక్కుర్తే కారణమని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం లక్షలాది ఎకరాలకు నీరందుతోందని తెలిపారు. ఎల్‌నినో, గోదావరి, కాళేశ్వరం జలాలపై చర్చించేందుకు రెండు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్‌ను కోరినట్లు చెప్పారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల వ్యవహారాలపై వాస్తవాలు వెల్లడిస్తామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినో కరువును అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వచ్చి ప్రజలను కలుస్తానని సీఎం తెలిపారు.

కొడంగల్ ఎత్తిపోతల టెండర్లలో భారీ దోపిడీ!

(మొదటి పేజీ తరువాయి)

సాధించేలా ఈ వ్యవహారం సాగిందని విమర్శించారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకతకు తావులేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు దక్కేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.**ఐదేళ్లలో కాదు.. ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం** ఈ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం భారీగా పెరగడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని తెలిపారు. అంటే దాదాపు ఐదు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రాజెక్టు ద్వారా ఒక్క చుక్క నీరు కూడా అందలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. **తాగునీటి కోసం ప్రజల అవస్థలు** తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచి, కాంట్రాక్టుల ద్వారా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. **రాహుల్‌గాంధీ స్పందించాలి** కొడంగల్ ఎత్తిపోతల పథకం టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న ఈ వ్యవహారాన్ని వివరిం చేందుకు క్రోనీ క్యాపిటలిజం, బహిరంగ దోపిడీ, క్లెప్టోక్రసీ వంటి పదాలు కూడా సరిపోవడం లేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇలాంటి దోపిడీకి సరిపో యే కొత్త పదాన్ని రాహుల్ గాంధీ సూచించాలని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ, టెండర్లలోనూ అనుకూలమైన సంస్థలకే లబ్ధి చేకూర్చే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు సీఎంల దీపావళి శుభాకాంక్షలు

అమరావతి, హైదరాబాద్,నవంబర్ 7 :

తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. **ప్రతి దీపం సమాజానికి వెలుగునివ్వాలి: చంద్రబాబు** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని చంద్రబాబు పేర్కొ న్నారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరి యాలని, ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు చిగురించాలని ఆకాంక్షించారు. మనం వెలిగించే ప్రతి దీపం ఇంటికే కాకుండా సమాజానికీ వెలుగునివ్వాలని, ఇతరుల జీవితాల్లో సంతోషం నింపడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐకమత్యం, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.**ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు: రేవంత్‌రెడ్డి** దీపావళి వెలుగులు ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజాప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలతో పండుగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.**పవన్ కల్యాణ్, కేసీఆర్ శుభాకాంక్షలు** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆయురారో గ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

దీపావళి పండుగపై ధరల భారం!

న్యూఢిల్లీ,నవంబర్ 7 : ఈ ఏడాది దీపావళి పండుగ సంబరాలు సామాన్యుల జేబులకు చిల్లులు పెట్టనున్నాయి. పండుగ మిఠాయిల తయారీకి అవసరమైన నెయ్యి, వెన్న, పాల ఉత్పత్తులతో పాటు డ్రైఫ్రూట్స్ ధరలు భారీగా పెరిగాయి. గత దీపావళితో పోలిస్తే కొన్ని రకాల పిస్తా ధరలు ఏకంగా 70 శాతం వరకు పెరిగాయి. మిఠాయిలు, బహుమతి ప్యాకెట్ల తయారీ వ్యయాలు కనీసం 15 శాతం పెరగడంతో పండుగ ఖర్చులు మరింత భారంగా మారాయి.**పాల ఉత్పత్తుల ధరల పెంపు** పండుగ సమయంలో డిమాండ్ పెరగడం, సరఫరా పరిమితుల కారణంగా అమూల్, నందిని, ఆవిన్ వంటి డెయిరీ సంస్థలు పలు ఉత్పత్తుల ధరలను పెంచాయి. అమూల్ కిలో నెయ్యి ధర రూ.630 నుంచి రూ.680కి చేరింది. 500 గ్రాముల నెయ్యి ప్యాక్ ధర రూ.325 నుంచి రూ.345కి పెరిగింది. 100 గ్రాముల వెన్న ప్యాక్ రూ.63 నుంచి రూ.66కు, 500 గ్రాముల ప్యాక్ రూ.310 నుంచి రూ.325కు చేరింది. ఆన్‌లైన్ మార్కెట్‌లో లీటరు నెయ్యి ధర రూ.700 నుంచి రూ.740 వరకు పలుకుతోంది.**ఆకాశాన్నంటుతున్న డ్రైఫ్రూట్స్ ధరలు** డ్రైఫ్రూట్స్ ధరలు కూడా సామాన్యులకు భారంగా మారాయి. గత దీపావళితో పోలిస్తే పిస్తా ధరలు 60 నుంచి 70 శాతం, బాదం ధరలు 20 నుంచి 40 శాతం పెరిగాయి. మిఠాయిల తయారీలో ఉపయోగించే పెషావరి పిస్తా కిలో ధర రూ.4,000కు చేరింది. పొట్టు తీయని పిస్తా హోల్‌సేల్ ధర ఏడాదిలో 74 శాతం పెరిగి కిలో రూ.1,650కు చేరింది. జీడిపప్పు ధరలు 5 నుంచి 8 శాతం, కిస్‌మిస్ 2 నుంచి 5 శాతం, ఖర్జూరం 5 నుంచి 10 శాతం, అంజీర్ 5 నుంచి 15 శాతం పెరిగాయి. అమెరికాఇరాన్ ఘర్షణల కారణంగా ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి దిగుమతులకు ఎదురవుతున్న సరఫరా సమస్యలు ధరల పెరుగుదలకు కారణమని దిగుమతిదారులు చెబుతున్నారు. **కార్పొరేట్ బహుమతుల బడ్జెట్‌కు కోత** ముడిసరుకులు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో మిఠాయిలు, ప్రీమియం గిఫ్ట్ హ్యాంపర్ల ధరలు కనీసం 15 శాతం పెరిగాయి. దీంతో పలు కంపెనీలు ఉద్యోగులు, ఖాతాదారులు, వ్యాపార భాగస్వాములకు ఇచ్చే దీపావళి కానుకల జాబితాను తగ్గిస్తున్నాయి. పెద్ద బహుమతి ప్యాకెట్లకు బదులుగా చిన్న ప్యాకెట్లను ఎంపిక చేసుకుంటున్నాయి.**పెరుగుతున్న ద్రవ్యోల్బణం** సెప్టెంబర్‌లో ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతానికి చేరగా, మొత్తం రిటైల్ ద్రవ్యోల్బణం 5.54 శాతానికి పెరిగింది. చక్కెర, మిఠాయిల ధరల ద్రవ్యోల్బణం ఆగస్టులో 10.9 శాతం ఉండగా, సెప్టెంబర్‌లో 13.8 శాతానికి చేరింది.

చక్కెర ధరల పెరుగుదల కూడా 24.3 శాతం నుంచి 29.8 శాతానికి ఎగబాకింది. ఈ పరిణామాలతో పండుగ కొనుగోళ్లు సామాన్య కుటుంబాల బడ్జెట్‌పై మరింత భారంగా మారనున్నాయి.

నదుల అనుసంధానంతోనే నల్లగొండ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం!

గోదావరి, కృష్ణా జలాలను అనుసంధానించాలి

డిండి ప్రాజెక్టుపై ప్రభుత్వ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదు: కల్వకుంట్ల కవిత

నల్లగొండ,నవంబర్ 7 జిల్లాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న సాగునీటి, తాగునీటి సమస్యలతో పాటు ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే గోదావరి, కృష్ణా నదుల అనుసంధానమే మార్గమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం డిండి



రిజర్వాయర్ వద్ద నిర్వహించిన ప్రజెంటేషన్‌లో ఆమె మాట్లాడారు. ఏదుల నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలిస్తామన్న ప్రభుత్వ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదని కవిత విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల ఇప్పటికే ఉన్న పాలమూరురంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలకూ ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకే అవసరమైన నీటిని తీసుకురాలేని పరిస్థితుల్లో డిండికి ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. గోదావరి జలాలను వినియో గించుకునేలా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న బస్వాపూర్ రిజర్వాయర్, అనుబంధ పనులను పూర్తి చేయాలని ఆమె సూచించారు. గత ప్రభుత్వ హయా ంలో సాగునీటి రంగంలో జరిగిన తప్పులకు తాను కూడా బాధ్యత వహిస్తానని అంగీకరించిన కవిత, ప్రస్తుత ప్రభుత్వం కూడా కీలక ప్రాజెక్టులను ముం దుకు తీసుకెళ్లడంలో విఫలమైందని విమర్శించా రు. కరువు పరిస్థితులతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బీజేపీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం మారిన తర్వాత కూడా వాటిని తిరిగి గాడిలో పెట్టేందుకు చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు లభించడం లేదని, ఎన్నికల సంఘం, ప్రధాన మీడియాపై అధికార పార్టీ ప్రభావం ఉందని విమర్శించారు.తన రాజకీయ ప్రయాణం, రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీల నుంచి నేర్చుకున్న విలువలు, 1975-77 అత్యవసర పరిస్థితి, 2004లో ప్రధానమంత్రి పదవిని తిరస్కరించడం వంటి అంశాలను ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. ప్రజల్లో అసహనం పెరుగుతోందని, ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణపై తాను ఆశాభావంతో ఉన్నానని సోనియాగాంధీ పేర్కొన్నారు.

నేడు, రేపు కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వర్షాలు

కోస్తాంధ్ర, నవంబర్ 7 :

రాయలసీమ ప్రాంతాల్లో నేడు, రేపు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కృష్ణా, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్ష సూచన ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

రష్యాతో ట్రంప్ రహస్య చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ట్రంప్ వెల్లడించారు. అయితే చర్చల వివరాలను మాత్రం బయటపెట్టలేదు.రష్యాతో సంబంధాలను మెరుగుపరుచుకోవడం ద్వారా చైనారష్యా బంధాన్ని బలహీనపరచడంతో పాటు ఇంధన రంగంలో ఆర్థిక ప్రయోజనాలు పొందాలని అమెరికా భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రష్యా నుంచి డీజిల్ దిగుమతులపై కూడా చర్చలు జరిగినట్లు కథనం పేర్కొంది.మరోవైపు, ఈ ఒప్పందం ఉక్రెయిన్ భద్రత, ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ట్రంప్‌పుతిన్ ప్రతినిధుల చర్చలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ల మంజూరు పత్రాలను అందజేయనున్నారు.**మూడు వర్గాలకు పింఛన్లు** కొత్తగా మంజూరు చేసిన పింఛన్లలో వితంతువులు, ఒంటరి మహిళలకు 3 లక్షలు, దివ్యాంగులకు లక్ష, కల్లుగీత, చేనేత కార్మికులకు 50 వేల పింఛన్లు కేటాయించారు. మొత్తం 4.50 లక్షల మంది అర్హులకు లబ్ధి చేకూరనుంది. **అన్ని జిల్లాల్లో పంపిణీ** కొడంగల్‌లో కార్యక్రమం ప్రారంభమైన అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నారు. కొత్తగా పింఛన్లు మంజూరైన వారందరికీ నవంబర్ నెల నుంచే పింఛను మొత్తాన్ని అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,నవంబర్ 7 (పి.సి.డబ్ల్యూ న్యూస్):

దీపావళి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలు సుఖసంతోషాలు, ప్రశాంతత, విజయాలతో వెలిగిపోవాలని ఆకాంక్షించారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో వీడియోను విడుదల చేశారు. గత కొన్నేళ్లుగా సైనికులతో కలిసి దీపావళి జరుపుకుంటున్న మోదీ.. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని వెల్లడించారు.

సిద్దిపేట అభివృద్ధి పనులపై హరీశ్‌రావు నిలదీత

(మొదటి పేజీ తరువాయి)

రహదారులు, 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించామని హరీశ్‌రావు తెలిపారు. చెరువుల అభివృద్ధితో పాటు ప్రతి మండలంలో గోదాములు నిర్మించామని పేర్కొన్నారు. అలాంటప్పుడు సిద్దిపేటలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు.**నిలిచిపోయిన ప్రాజెక్టులపై ప్రశ్నలు** రంగనాయకసాగర్ కాలువల పనులు గతంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను మూడేళ్లయినా పూర్తి చేయలేదని హరీశ్‌రావు ఆరోపించారు. వెయ్యి పడకల ఆస్పత్రి, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయని విమర్శించారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించడం వెనుక కారణమేంటని ప్రభుత్వాన్ని నిలదీశారు.**రైతులకు ఇచ్చిన హామీలేవీ?** మూడు పంటలకు రైతుబంధు ఇవ్వలేదని హరీశ్‌రావు ఆరోపించారు. గతంలో వ్యవసాయ బావుల వద్ద 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేదని, ప్రస్తుతం 7 నుంచి 8 గంటలకే ఎందుకు పరిమితమవుతోందని ప్రశ్నించారు. విద్యుత్ అంతరాయాలతో రైతుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు.మూడేళ్లుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేశానని ముఖ్యమంత్రి చెబుతున్నారని, ఆ కష్టం ప్రజల కోసమా? కమీషన్ల కోసమా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేటలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం!

ఏడాదిన్నరలో 10,456 గ్రామాల్లో భూముల సీసర్వే పూర్తి

ప్రతి భూమికి పట్టాతో పాటు మ్యాప్.. ప్రత్యేక భూధార్ నంబర్: మంత్రి పొంగులేటి



హైదరాబాద్,నవంబర్ 7 : రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో భూ దోపిడీ జరిగిందని ఆరోపించారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామలో ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన, నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భూముల సమగ్ర రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఏడాదిన్నరలో 10,456 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రతి భూమికి పట్టాతోపాటు మ్యాప్ అందజేస్తామని, ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు.దీంతో భూముల వివరాల్లో పారదర్శకత పెరిగి, భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడటంతో పాటు రాష్ట్రంపై రూ.8.25 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని విమర్శించారు. గత ప్రభుత్వ అప్పులకు ప్రతినెలా రూ.6,500 కోట్లు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు.

జేసీబీతో వచ్చిన అధికారులకే అడ్డుకట్ట.. అక్రమ షెడ్డు యజమాని అంత పవర్‌ఫులా?

- ప్రభుత్వ భూమిలో షెడ్డు.. అధికారులపై నిర్మాణదారుడి పెత్తనమా?
- ప్రభుత్వ భూమి కబ్జాకు రాజకీయ కవచమా? అధికారులకే బెదిరింపులా?
- కూల్చివేతకు వెళ్లిన అధికారులే వెనక్కి.. నిర్మాణదారుడిదే రాజ్యమా?
- టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సుమిత్రకే సవాల్.. ప్రభుత్వ భూమిలో
- జేసీబీని ఆపినదెవరు? ప్రభుత్వ భూమిని కాపాడలేనంత బలహీనమా యంత్రాంగం?
- అక్రమ షెడ్డు ముందు అధికారుల ఆయుధాలు అటకెక్కాయా?
- ప్రభుత్వ భూమిపై ప్రైవేటు పెత్తనం.. టౌన్‌ప్లానింగ్ శాఖ ప్రేక్షకపాత్రా?



తీవ్రమైన విషయం. రాజకీయ పలుకుబడి పేరుతో ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టే పరిస్థితి ఏర్పడితే సామాన్య ప్రజలకు చట్టంపై నమ్మకం ఎలా ఉంటుంది? సాధారణ పౌరుల చిన్నపాటి నిర్మాణాలపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకునే అధికారులు, ప్రభుత్వ భూమిలో భారీ షెడ్డు వ్యవహారంలో మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తున్నారనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. నిర్మాణదారుడికి రాజకీయంగా ఎవరి అండ ఉందన్నది ఊహాగానాలకే పరిమితం కాకుండా విచారణ ద్వారా తేల్చాలి. అదే సమయంలో అధికారులపై ఒత్తిడి వచ్చినట్లు ఆధారాలు ఉంటే వాటిని పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

వరుస కథనాలు వచ్చినా కదలని వ్యవస్థనా?

ప్రభుత్వ భూమిలో షెడ్డు నిర్మాణంపై పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమైన తర్వాతే టౌన్‌ప్లానింగ్ అధికారులు జేసీబీతో క్షేత్రస్థాయికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందా? ముందుగానే అధికారులు స్పందించి ఉంటే ఈ వివాదం ఇంతవరకు వచ్చేదా? మీడియా కథనాల తర్వాత కదిలిన యంత్రాంగం, ఇప్పుడు కూల్చివేత చర్యలను పూర్తిచేయడంలో ఎందుకు వెనుకబడుతోంది? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి.

ఒకసారి కూల్చివేతకు వెళ్లిన తర్వాత కూడా అక్రమ నిర్మాణం తొలగించకపోతే అధికారుల చర్యలపై ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతాయి. కేవలం తనిఖీలు, హెచ్చరికలు, నోటీసులతో సరిపెట్టకుండా చట్టబద్ధమైన చర్యలను చివరి వరకు అమలు చేయాల్సిన అవసరం ఉంది.







ప్రభుత్వ భూమి.. ప్రైవేటు సామ్రాజ్యమా?

ప్రభుత్వ భూమిలో షెడ్డు నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారు? అసలు ఆ భూమి ఎవరి ఆధీనంలో ఉంది? రెవెన్యూ రికార్డుల్లో భూమి స్వరూపం ఏమిటి? నిర్మాణదారుడి వద్ద చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు వస్తున్నా సంబంధిత శాఖలు పూర్తిస్థాయిలో స్పందించకపోవడానికి కారణమేమిటి? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆక్రమణల ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ ఆస్తిపై ప్రైవేటు వ్యక్తుల పెత్తనం కొనసాగితే సంబంధిత శాఖల బాధ్యత ఏమిటన్నది ఉన్నతాధికారులు స్పష్టం చేయాలి.

జేసీబీతో వెళ్లిన అధికారులకు అడ్డంకులు.. ఎవరి ధైర్యంతో?

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెళ్లిన అధికారులకు సహకరించాల్సింది పోయి అడ్డంకులు సృష్టించినట్లు ఆరోపణలు రావడం తీవ్రమైన అంశం. టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సుమిత్ర బృందం కూల్చివేతకు వెళ్లిన సమయంలో అసలు ఏం జరిగింది? నిర్మాణదారుడు అధికారులను అడ్డుకున్నారా? సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారా? రాజకీయ నాయకుల పేర్లు ప్రస్తావించారా? అధికారులు వెనుదిరగడానికి కారణాలేమిటి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.ప్రభుత్వ విధుల్లో ఉన్న అధికారుల చర్యలకు ఎవరైనా అడ్డుపడితే దానిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసు, మున్సిపల్ యంత్రాంగంపై ఉంది. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారించి వెల్లడించాలి.

రాజకీయ పలుకుబడి ఉంటే ప్రభుత్వ భూమి సొంతమవుతుందా?

రాజకీయ అండ ఉందంటూ నిర్మాణదారుడు అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు వస్తున్న ఆరోపణలు నిజమైతే అది మరింత కరువైనట్లా? అన్న ప్రశ్న తలెత్తుతోంది.

ఉన్నతాధికారులారా.. ప్రభుత్వ భూమికి రక్షణ కల్పిస్తారా?

రాంకీ మార్వెల్ వన్ సమీపంలోని షెడ్డు వ్యవహారంపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. మొదట భూమి హక్కులు, సర్వే నంబర్, రెవెన్యూ రికార్డులు, నిర్మాణ అనుమతులపై సమగ్ర పరిశీలన చేపట్టాలి. ప్రభుత్వ భూమి అని నిర్ధారణ అయితే ఆక్రమణను తొలగించేందుకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

కూల్చివేతకు వెళ్లిన అధికారులకు ఎదురైనట్లు చెబుతున్న అడ్డంకులపై కూడా ప్రత్యేక విచారణ జరపాలి. విధులకు ఆటంకం కలిగించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించేందుకు ఉన్నతాధికారులు తగిన రక్షణ కల్పించాలి.

ప్రభుత్వ భూమి ఎవరి జాగీరు కాదు.. అధికారుల ఆదేశాలు ఎవరి ఇష్టానికి లోబడవు!

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన యంత్రాంగమే ఒత్తిళ్లకు తలొగ్గుతోందనే విమర్శలు రావడం ప్రజాస్వామ్య పరిపాలనకు మంచిది కాదు. జేసీబీతో వెళ్లిన అధికారులకే అడ్డంకులు ఎదురైనట్లు వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు మౌనం వీడాలి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం జరిగిందా? కూల్చివేత చర్యలకు ఎవరు అడ్డుపడ్డారు? రాజకీయ పలుకుబడి పేరుతో ఒత్తిళ్లు తెచ్చారా? ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాలి.

కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (పీపుల్స్ న్యూస్)

ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులకే అడ్డంకులు ఎదురైతే.. ఇక ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఎక్కడ? అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన టౌన్‌ప్లానింగ్ యంత్రాంగానికే నిర్మాణదారులు సవాలు విసురుతున్నారా? రాజకీయ పలుకుబడి పేరుతో అధికారుల విధులకు ఆటంకాలు కలిగిస్తున్నారా? గాజులరామారం సర్కిల్--57 పరిధిలోని రాంకీ మార్వెల్ వన్ సమీపంలో వెలుగుచూస్తున్న షెడ్డు నిర్మాణ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమిలో అక్రమంగా షెడ్డు నిర్మిస్తున్నారనే ఆరోపణలపై చర్యలకు వెళ్లిన అధికారుల బృందానికి అడ్డంకులు ఎదురైనట్లు ప్రచారం జరుగుతుండటంతో టౌన్‌ప్లానింగ్ శాఖ పనితీరుపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సుమిత్ర సిబ్బందితో కలిసి జేసీబీ సహాయంతో షెడ్డు కూల్చివేతకు వెళ్లినట్లు సమాచారం. అయితే నిర్మాణదారుడు అధికారుల చర్యలను అడ్డుకున్నట్లు, తనకు రాజకీయ పలుకుబడి ఉందంటూ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకే రక్షణ

ములుగు శివారులో నాటుసారా తయారీ కేంద్రంపై ఎక్సైజ్ దాడులు!

- 40 లీటర్ల నాటుసారా, 5 బండ్లు స్వాధీనం.. 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- ఇద్దరు అరెస్ట్.. మరో ఇద్దరు పరారీ.. ఇంకొకరి కోసం గాలింపు!



ములుగు, జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (పీపుల్స్ న్యూస్)

ములుగు మండలంలో నాటుసారా తయారీ, అక్రమ విక్రయాలపై ఎక్సైజ్ శాఖ కొరడా ఝళిపించింది. రామ్‌నగర్ తండా శివారులో గుట్టుచప్పుడు కాకుండా నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారంతో శుక్రవారం ఉదయం ఎక్సైజ్ అధికారులు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుస్మిత ట్రైనింగ్ ఎస్సై లక్ష్మణ్ కానిస్టేబుల్ రాజేందర్ నరేష్ రాజు రాజకుమార్ చంద్రయ్య ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో అక్రమంగా తయారు చేస్తున్న 40 లీటర్ల నాటుసారా, ఐదు బండ్లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు అధికారులు వెల్లడించారు. మరో వ్యక్తి వివరాలు, ఈ వ్యవహారంలో అతడి పాత్రపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా తయారీకి అడ్డుకట్ట ఎప్పుడు?నాటుసారా తయారీ, విక్రయాల వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడటమే కాకుండా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయి. తక్కువ ధరకు లభిస్తుందనే కారణంతో కొందరు ఈ ప్రమాదకరమైన మద్యానికి బానిసలవుతున్నారు. అక్రమ తయారీ కేంద్రాలను గుర్తించి దాడులు నిర్వహించడమే కాకుండా, వాటి వెనుక ఉన్న అసలు సూత్రధారులను కూడా వెలికితీయాల్సిన అవసరం ఉంది.

పరారైన వారిని పట్టుకోవడంతో పాటు నాటుసారా తయారీకి అండగా నిలుస్తున్న నెట్‌వర్క్‌పై ఎక్సైజ్ శాఖ పూర్తిస్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అక్రమ నాటుసారా వ్యాపారానికి శాశ్వతంగా అడ్డుకట్ట పడాలని స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయికి ఎన్నికైన జెడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ విద్యార్థులు



ములుగు వెంకటాపూర్ ప్రతినిధి నవంబర్ 07 ,(పీపుల్స్ న్యూస్)

జిల్లా విద్యాశాఖ ములుగు ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ లో అత్యుతమ ప్రతిభ కనబరిచి జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందారు.

నీటి పొదుపు పునర్వినియోగం అనే ఉప అంశంపై గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ టైటిల్ తో ఈ విద్యార్థులు ఇంకుడు గుంతల యొక్క ప్రాముఖ్యతను ఫీల్డ్ సర్వే చేసి నివేదికను రూపొందించి పోటీలో ప్రదర్శించగా జిల్లా స్థాయిలో ఈ ప్రాజెక్టు మొదటి స్థానంలో నిలిచింది.

ఈ సందర్భంగా విద్యార్థులు పి శ్రావ్య, ఎం స్వాతి లకు ప్రధానోపాధ్యాయురాలు రాధిక, గైడ్ టీచర్ కిరణ్ కుమార్ సీనియర్ ఉపాధ్యాయులు బాబురావు ఫిరోజ్ సంధ్యారాణి అంబేద్కర్ వేణు కిషోర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ం

అపరమేధావి డా.దివ్యమూర్తి అభిమానుల సంఘం కందుల ప్రభాకర్ నియామకం.



ఖమ్మం/నవంబర్07/(పీపుల్స్ న్యూస్)

తల్లంపాడు గ్రామానికి చెందిన కందుల ప్రభాకర్ అపరమేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఖమ్మంరూరల్ మండల ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కందుల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ పదవి రావడం తనకు సంతోషంగా ఉందని తనకు ఈ బాధ్యత ఇచ్చిన అభిమానుల సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. డా. దివ్యమూర్తి యొక్క ప్రతిభను గమనించి అతనికి అభిమానిగా మారానని, ఈ పదవి రావడం తనకు సంతోషంగా ఉందని ఈ పదవి వల్ల మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో అభిమానుల సంఘ కార్యక్రమాల్లో తనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఫోన్ పేరుతో భారీ స్కామ్.. వివరాలివే..

హైదరాబాద్, నవంబర్ 7: నగరంలో నకిలీ ఆపిల్ ఐఫోన్ ఉత్పత్తుల విక్రయాల గుట్టురట్టయింది. ఒరిజినల్ ఐఫోన్లు, ఆపిల్ వాచీలు, ఇయర్‌బడ్స్ అంటూ నకిలీ వస్తువులను ఓ ముఠా విక్రయిస్తోంది. అమాయక ప్రజలను టార్గెట్ చేసి మోసాలకు పాల్పడుతోంది. పక్కా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు తనిఖీ నిర్వహించగా అసలు బండారం బయటపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన ఆవేష్ ఖాన్, అల్తమాష్ ఈ నకిలీ ఐఫోన్లను అమాయక ప్రజలకు అంటగడుతున్నారని పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లోని



మలక్‌పేట్ సైదనగర్‌లో నివాసముంటున్న నిందితుడు అల్తమాష్(26)ను రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 2 ఐఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒకటి నకిలీది. అలాగే అతడి దగ్గర నుంచి నాలుగు నకిలీ ఆపిల్ స్మార్ట్ వాచీలు, ఏడు నకిలీ ఇయర్‌బడ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అల్తమాష్‌ను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు. కాగా ప్రధాన నిందితుడు ఆవేష్ ఖాన్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు సమాచారం. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు

25 లీటర్ల నాటుసారా స్వాధీనం.. రెండు ద్విచక్ర వాహనాలు సీజ్.. నలుగురిపై కేసులు నమోదు





ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లాలో నాటుసారా అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో నాటుసారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అధికారులకు పట్టుబడ్డారు.తాడ్వాయి మండల కేంద్రం నుంచి కాటాపూర్‌కు నాటుసారా తరలిస్తున్న నార్లాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులతో పాటు, గోవిందరావుపేట మీదుగా చెల్వాయికి నాటుసారా రవాణా చేస్తున్న మాన్యాతండాకు చెందిన వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు.ఈ దాడుల్లో మొత్తం 25 లీటర్ల నాటుసారాతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ పెట్రోలింగ్‌లో ట్రైనీ ఎస్సై టి. లక్ష్మణ్ రావు, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, సిబ్బంది నరేష్, రాజ్‌కుమార్, బీర్బల్, రాజు, చంద్రయ్య పాల్గొన్నారు.నాటుసారా అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

ఆపదలో ఆపన్నహస్తం.

- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ కుమార్!లి
- రక్తపు గాయాలతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న రైతుకు అండగా నిలిచిన ఎస్ఐ..
- పోలీస్ యూనిఫాంలోనూ సజీవంగా ఉన్న మానవత్వం!





భూపాలపల్లి, చిట్యాల ప్రతినిధి నవంబర్ 07 (పీపుల్స్ న్యూస్)
పోలీసులంటే కేవలం శాంతిభద్రతలను కాపాడేవారే కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి ప్రాణాలు కాపాడే మానవతావాదులని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ కుమార్ నిరూపించారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్తున్న ఆయన, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ రైతును చూసి చలించిపోయారు. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన కాడాసుల రామన్న తన అత్తగారింటి గ్రామమైన చిట్యాల మండల కేంద్రంలో నివాసముంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వ్యవసాయ పంటలకు అవసరమైన పురుగుమందులు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంపై పరకాలకు వెళ్లారు. పురుగుమందులు కొనుగోలు చేసుకుని తిరిగి చిట్యాలకు వస్తుండగా జూకల్ గ్రామ శివారులో ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో రామన్న తలకు తీవ్ర గాయాలై రక్తపు మడుగులో పడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ కుమార్ ప్రమాదాన్ని గమనించారు. ఆ దృశ్యాన్ని చూసి చలించిపోయిన ఆయన, క్షణం ఆలస్యం చేయకుండా వెంటనే సహాయక చర్యలకు ఉపక్రమించారు.

ముందుగా బాధితుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, హుటాహుటిన అంబులెన్స్‌ను రప్పించి రామన్నను చికిత్స నిమిత్తం పరకాల ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.యూనిఫాం వెనుక ఓ మంచి మనసు.. అధికార బాధ్యత వెనుక ఓ మానవతా హృదయం!సాధారణంగా ప్రమాదం జరిగినప్పుడు చాలామంది చూస్తూ వెళ్లిపోతుంటారు. మరికొందరు తమకెందుకులే అని పక్కకు తప్పుకుంటారు. కానీ ఎస్ఐ పోచంపల్లి సతీష్ కుమార్ మాత్రం అలా ఆలోచించలేదు. తన కళ్లముందు ఓ మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉండటాన్ని చూసి చలించిపోయి, బాధ్యతాయుతంగా స్పందించారు. ఆ సమయంలో ఆయనకు గుర్తొచ్చింది ఖాకీ యూనిఫాం బాధ్యత మాత్రమే కాదు.. ఓ మనిషి ప్రాణం విలువ!పోలీసులంటే కేవలం నేరస్తులను పట్టుకునేవారే కాదు.. ఆపదలో ఉన్న సామాన్యులకు అండగా నిలిచే ఆపన్నహస్తాలని తన చర్యలతో చాటిచెప్పారు. ఒక ప్రాణం విలువ తెలిసినవాడే నిజమైన మనిషి.. ఆ ప్రాణాన్ని కాపాడేందుకు తక్షణమే స్పందించినవాడే నిజమైన సేవకుడు. చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ కుమార్ చూపిన ఈ మానవత్వం పోలీస్ శాఖకే గర్వకారణం. విధి నిర్వహణతో పాటు మానవీయ విలువలకు ప్రాధాన్యతనిచ్చిన ఆయనపై స్థానికులు, ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి మానవతావాద పోలీసు అధికారులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు. సెల్యూట్ సతీష్ కుమార్ సార్‌మీ ఖాకీ వెనుక ఉన్న మంచి మనసుకు హృదయపూర్వక అభినందనలు.!

రామప్ప దేవాలయంను సందర్శించిన రష్యా దేశస్థులు .







వెంకటాపూర్ రామప్ప, నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం రామప్ప దేవాలయం చరిత్ర ను శిల్పకళా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలీసులు అరుణ్ కుమార్, శ్రీనివాస్ ,శ్రీకాంత్, భద్రు, దశరథ్ దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు భారీ దరఖాస్తులు - జిల్లాల వారీగా వివరాలివే



హైదరాబాద్, నవంబర్ 7: రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఓటు నమోదు కోసం మొత్తం 12,69,761 దరఖాస్తులు వచ్చాయి. 2021 ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సంఖ్య పెరిగింది. గ్రాడ్యుయేట్ ఓటర్ల దరఖాస్తుల గడువు నిన్నటితో ముగిసింది. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ నియోజకవర్గంలో 5,99,394 దరఖాస్తులు రాగా వరంగల్–ఖమ్మం–నల్గొండలో 6,70,367 ఫామ్ 18లు అందాయి.

ఈ నియోజకవర్గంలో జిల్లాలవారీగా వచ్చిన దరఖాస్తులు

గత గ్రాడ్యుయేట్ ఎన్నికలప్పుడు మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ నియోజకవర్గంలో 5,76,462 దరఖాస్తులు రాగా వరంగల్–ఖమ్మం–నల్గొండలో 5,63,282 అప్లికేషన్లు వచ్చాయి. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 1,51,596 దరఖాస్తులు రాగా అతితక్కువగా నారాయణ పేట జిల్లాలో 20,087 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.ఇక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 1,41,808, హైదరాబాద్‌లో 1,04,349, వికారాబాద్ జిల్లాలో 40,147, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 45,611, నాగర్‌కర్నూలులో 43,667, వనపర్తి జిల్లాలో 29,155, జోగులాంబ గద్వాల జిల్లా నుంచి 22,974 పట్టభద్రులు ఓటు కోసం దరఖాస్తు చేశారు.

సిద్దిపేట జిల్లాలో అత్యల్ప దరఖాస్తులు

వరంగల్–ఖమ్మం–నల్గొండ నియోజకవర్గంలో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1,14,525 దరఖాస్తులు రాగా సిద్దిపేట జిల్లా నుంచి కేవలం 7,329 అప్లికేషన్లు మాత్రమే అందాయి. సూర్యాపేట జిల్లాలో 73,990, యాదాద్రి భువనగిరిలో 49,789, జనగామ జిల్లాలో 35,418, మహబూబాబాద్‌లో 53,718, వరంగల్ జిల్లాలో 66,957, హనుమకొండలో 68,056, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 17,907, ములుగు జిల్లాలో 15,337, భద్రాద్రి కొత్తగూడెంలో 57,370 దరఖాస్తులు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో నల్గొండ తర్వాత ఖమ్మం జిల్లాలో అధికంగా 1,09,971 ఫామ్? 18లు అందాయి. ప్రస్తుతం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

నామినేషన్ల ఆఖరి గడువుదాకా దరఖాస్తు చేసుకోవచ్చు

మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1,15,350 దరఖాస్తులే ఆమోదం పొందగా వరంగల్–ఖమ్మం–నల్గొండలో 2,33,861 ఓట్లు ఓకే అయ్యాయి. ఈనెల 25న గ్రాడ్యుయేట్ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించి, అదే రోజు నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తారు. ఈ సమయంలోనూ ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. డిసెంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు. అయితే తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రాడ్యుయేట్ ఎన్నికల నామినేషన్ల గడువు చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని సీఈవో వెల్లడించారు.

మాదిగ విద్యార్థిని విద్యార్థుల హక్కుల సాధనకై భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలి.

- వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి





ఖమ్మం/వరంగల్ /నవంబర్ 07/(పీపుల్స్ న్యూస్)
మాదిగ విద్యార్థిని విద్యార్థులు వారి భవిష్యత్తు కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు నేడు సంగెం మండల్ పరిధిలో ఉన్న మోడల్ స్కూల్ లో మాదిగ విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు చింతం సిద్ధూ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్పే ఎస్ఎంఎస్పీ మాజీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జి వంగూరు ఆనందరావు మాదిగ పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజలో సగవరంగా ఎదగాలంటే అది ఒక విద్య తోనే సాధ్యమవుతుందని విద్య మన చేతిలో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నేటి సమాజంలో సామాజికంగా సమాన అవకాశాలు సామాజిక న్యాయం దక్కాలంటే అది కేవలం విద్య తో నే సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేసారు ఈ సమావేషంలో ఎమ్మార్పీఎసు మాజీ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మరియు ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ చింతం సిద్ధూ మాదిగ లు విశిష్టతి ఎదులు గా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ జాబితాలోని మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలకు సామాజిక న్యాయం తగ్గాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక ఉద్యమాల విజయ రథసారథి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ జాబితాలోని 59 కులాలకు సమాన అవకాశాలు దక్కేందుకు ఈ దేశంలో మూడు దశాబ్దాలు పైబడి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన సందర్భం ఉన్నదని అది సమాజం మొత్తానికి తెలుసని ఆ పోరాట ఫలితమే నేడు ఎస్సీ జాబితాలోని 59 కులాలకు సామాజిక న్యాయం సమాన అవకాశాలు దక్కటానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమ అధినేత మందకృష్ణ మాదిగ సాగించిన అలుపెరుగని పోరాటాల పలితమే ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధ సాధన అని ఈ సందర్భంగా తెలియజేసినారు సాధించిన వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను కోరినారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు మండల ఇన్చార్జి కోడూరు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సంఘం మండల మాజీ అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు చిర్ర సునీల్ మాదిగ మోడల్ స్కూల్ ఎంఎస్ఎఫ్ అధ్యక్షులుగా లేదల శ్రీ శాంత్ మాదిగ గజ్జల శ్రీకాంత్ మాదిగ దుప్పట్ల అజయ్ మాదిగ అధ్యక్షురాలుగా కోగెళ్ల ప్రసన్న మాదిగ గిన్నారపు వోలువ మాదిగ సదిరం పూర్ణమ్మ మాదిగ కాగితాల సౌమ్య మాదిగ గాలి శ్రీ మాదిగ సంఘాల ప్రవళిక మాదిగ పసునూరి లక్ష్మీ ప్రియ మాదిగ కొమ్ముల తేనె శ్రీ మాదిగ తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధిపై మంత్రి మాటలు విడ్డూరంగా ఉంది

- సీతక్క ప్రజలను మభ్యపెట్టొద్దు
- బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
- రామప్పకు గోదావరి జలాలు తెచ్చిన ఘనత కేసీఆర్ దే
- బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్



వెంకటాపూర్ (రామప్ప) నవంబర్ 07 (పీపుల్స్ న్యూస్)

వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం తో పాటు పలు పంచాయతీల్లో శుక్రవారం పర్యటించిన మంత్రి సీతక్క గ్రామాల అభివృద్ధి, రామప్ప రిజర్వాయర్‌కు నీటి సరఫరా, కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉండటం తోపాటు ఈ ప్రాంత ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్క రమేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేసి, పల్లెల రూపురేఖలనే మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, వీధి దీపాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆశా వర్కర్ల వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గత ప్రభుత్వం కృషి చేసిందన్నారు.మూడేళ్లుగా అధికారంలో ఉండి ములుగు జిల్లాకు మీరు కొత్తగా సాధించిన అభివృద్ధి ఏమిటని మంత్రి సీతక్కను ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకు, నిర్మించిన భవనాలకు రిబ్బన్లు కట్ చేస్తూ వాటిని మీ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం తప్ప కొత్తగా సాధించిందేమిటని నిలదీశారు. ప్రజల ముందు అభివృద్ధి గురించి గొప్పలు చెప్పడం కాదు, క్షేత్ర స్థాయిలో చేసిన పనులను చూపించాలని సవాల్ విసిరారు. రామప్పకు నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.కాకతీయుల చారిత్రక వారసత్వమైన రామప్ప చెరువును నిత్యం నీటితో కళకళలాడేలా చేయాలనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని మల్క రమేష్ తెలిపారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కృషితో భీంగనపూర్ చెరువు నుంచి రామప్ప చెరువుకు నీటిని తరలించే ఏర్పాట్లు చేసి రామప్పను నిండు కుండలా మార్చేందుకు చర్యలు చేపట్టారని గుర్తు చేశారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ములుగు జిల్లాకు కొత్తగా ఎక్కడి నుంచి నీళ్లు తీసుకొచ్చారని ప్రశ్నించారు. నిజంగానే కొత్తగా నీటి వనరులు కల్పించి ఉంటే, వేసంగి పంటకు సాగునీరు ఇవ్వలేమని ఎందుకు చెబుతున్నారని నిలదీశారు. రైతులకు సాగునీరు అందించలేని పరిస్థితుల్లో గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.కాళేశ్వరంపై అవగాహన లేకుండా విమర్శలు హాస్యాస్పదం.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలోని అనేక ప్రాంతాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టును నిర్మించిందని తెలిపారు. ప్రాజెక్టుపై మూడేళ్లుగా విమర్శలు చేయడం తప్ప, ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లు అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ సమస్యలను పరిష్కరించి, అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించేందుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? రైతులకు సాగునీరు ఎక్కడ? గ్రామాలకు అభివృద్ధి ఎక్కడ? అని ప్రశ్నించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానం చెప్పకుండా గత ప్రభుత్వంపై నిందలు వేయడం తగదన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ వాటిని తమ విజయాలుగా చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు.

-మంత్రి సీతక్కకు మల్క రమేష్ సూటి ప్రశ్నలు

మూడు సంవత్సరాల పాలనలో ములుగు జిల్లాకు కొత్తగా తీసుకొచ్చిన సాగునీటి ప్రాజెక్టు ఏది?రామప్ప చెరువుకు మీరు కొత్తగా అందించిన నీటి వనరు ఏమిటి?రైతులకు వేసంగి పంటకు సాగునీరు అందించలేమని ఎందుకు చెబుతున్నారు? బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన అభివృద్ధి పనులను మీ ప్రభుత్వ ఘనతగా ఎందుకు ప్రచారం చేసుకుంటున్నారు?కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యలను పరిష్కరించి రైతులకు నీళ్లు అందించేందుకు మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నలు గుప్పించారు. ఇకనైనా అబద్ధపు ప్రచారాలు, రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మంత్రి సీతక్కకు మల్క రమేష్ హితవు పలికారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తమ ఓటు ద్వారా సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు.

దీపావళి శుభాకాంక్షలు కలెక్టర్ ప్రతిమసింగ్



మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 07

మెదక్ జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు,పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని,తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు తావులేకుండా చూసుకోవాలని తెలిపారు. దీపావళి పర్వదినం జిల్లా ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

దివ్యాంగుల సంక్షేమనికి విశేష సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు రాష్ట్రస్థాయి అవార్డులు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- ఈ నెల 18లోగా దరఖాస్తు చేసుకోవాలి



మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 07

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3, 2026న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో దివ్యాంగుల కోసం విశేష కృషి చేసిన వ్యక్తులు మరియు సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రస్థాయి అవార్డులను ప్రదానం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, సాధికారత, విద్య, ఉపాధి మరియు సమాజంలో సమాన అవకాశాల కల్పన వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన వ్యక్తులు, సంస్థలు సంబంధిత దరఖాస్తు ఫారాలను మరియు మార్గదర్శకాలను వెబ్‌సైట్‌లో పొందవచ్చని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో కలిపి 18-11-2026వ తేదీలోగా సంబంధిత కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. దివ్యాంగుల హక్కులు,గౌరవప్రదమైన జీవనం మరియు సాధికారత కోసం కృషి చేస్తున్న అర్హులైన వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెరకు రైతుల సమావేశం.





ఖమ్మం/నేలకొండపల్లి/నవంబర్07/(పీపుల్స్ న్యూస్)

2026-27 చెరకు గానుగాడు సీజన్‌కు సంబంధించి టన్ను చెరకు ధరను ప్రకటించారు.2026-27 చెరకు గానుగాడు సీజన్‌కు సంబంధించి టన్ను చెరకు ధర వివరాలు:కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధర ప్రకారం టన్ను చెరకు ధర: రూ. 3,382.92మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (మ్రీూ×ూ) యాజమాన్యం ప్రకటించిన అదనపు ధర: రూ. 207.082025-26 చెరకు నాటు సీజన్‌లో మొక్క మరియు పిలక తోటలకు ఇచ్చే రాయితీ కలుపుకొని టన్నుకు సగటు ధర: రూ. 210.00పై మొత్తాలన్నింటినీ కలిపి, 2026-27 చెరకు గానుగాడు సీజన్‌కు కర్మాగారానికి సరఫరా చేసే టన్ను చెరకు ధరను రూ. 3,800.00గా ప్రకటించారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నామ కృష్ణయ్య గారు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా కర్మాగారానికి తక్కువ మొత్తంలో చెరకు గానుగకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, రైతుల కష్టసుఖాలు తమకు తెలుసునని, తాము కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామని తెలిపారు. రైతు సోదరులందరూ యాజమాన్యానికి సహకరిస్తూ అధిక విస్తీర్ణంలో చెరకు సాగు చేసి, కర్మాగారానికి అధిక మొత్తంలో చెరకు సరఫరా చేయాలని కోరారు.అలాగే, 2026-27 చెరకు గానుగాడు సీజన్‌కు సంబంధించి 16-11-2026న ముహూర్త కార్యక్రమం నిర్వహించి, 19-11-2026 నుంచి చెరకు గానుగ ప్రారంభించాలని నిర్ణయించినట్లు శ్రీ నామ కృష్ణయ్య తెలిపారు.ఈ సమావేశంలో చెరకు రైతులతో పాటు మధుకాన్ షుగర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నామ కృష్ణయ్య ూూా శ్రీ కోటయ్య ణ+వీ (ఙుఅవ) శ్రీ అప్పారావు మరియు ూ+వీ (ఽ=) శ్రీ నరేష్ పాల్గొన్నారు.

ఏఎస్‌డీడీ జాబితాలోని ఓటర్లకు మరో అవకాశం

నవంబర్ 21లోగా గణన పత్రాలు సమర్పించాలి: అడిషనల్ కలెక్టర్ విక్టర్



కామారెడ్డి, నవంబర్ 7

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏఎస్‌డీడీ జాబితాలో గుర్తించబడిన ఓటర్లకు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు అడిషనల్ కలెక్టర్ విక్టర్ తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ గైర్హాజరైనవారు, నివాసం మారినవారు, మరణించినవారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదైనవారు, డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించబడిన వారి పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటు చేసుకోలేదని పేర్కొన్నారు.సంబంధిత ఓటర్లు ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవాలని సూచించారు. పేర్లు చేర్చుకునేందుకు బూత్ స్థాయి అధికారులు (ఢీూా), సహాయ ఎన్నికల నమోదు అధికారులు లేదా ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించి అవసరమైన గణన పత్రాలను సమర్పించాలని తెలిపారు.అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 2026 నవంబర్ 21వ తేదీలోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులకు గణన పత్రాలు అందజేయాలని అడిషనల్ కలెక్టర్ విక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలి

- ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో భారీ ధర్నా
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ పిలుపు



బాలానగర్ నవంబర్ 08 (పీపుల్స్ న్యూస్)

రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే నియంత్రించి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జీవన వ్యయంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కూకట్‌పల్లి మండల పరిధిలోని శ్రీశ్రీనగర్, రాజీవ్ గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ధరల పెరుగుదల వల్ల ఎదురవుతున్న సమస్యలను వివరిస్తూ, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు చేపట్టనున్న ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, కూరగాయలు, వంటగ్యాస్ తదితర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య కుటుంబాల బడ్జెట్ తలకిందులవుతోందన్నారు. రోజువారీ కూలీపై ఆధారపడే కార్మికులు, చిరుద్యోగులు, పేద కుటుంబాలు పెరుగుతున్న ఖర్చులను భరించలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆదాయాలు పెరగకపోయినా ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ప్రజల ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ధరల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించి, ధరల తగ్గింపునకు కృషి చేయడమే ఈ ధర్నా ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు, కార్మికులు, మహిళలు, యువత, ప్రజాసంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీశ్రీనగర్ శాఖ కార్యదర్శి కె. మనోహరి, బీసీ హక్కుల సాధన సమితి కూకట్‌పల్లి మండల అధ్యక్షుడు గంగన్న బాలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 5, 6 తేదీల్లో గద్వాలలో శతావధానం

75 మంది పండితుల ప్రశ్నలకు డా. మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ సమాధానాలు

దిశ, గద్వాల: విద్వద్గద్వాలగా పేరొందిన గద్వాల పట్టణంలో డిసెంబర్ 5, 6 తేదీల్లో ప్రముఖ అవధాని డా. మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ శతావధాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అవధాన విద్యా వికాస పరిషత్తు, జోగులాంబ గద్వాల సాహితీ సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

మొత్తం 75 మంది పండితులు పృచ్ఛకులుగా పాల్గొని 25 సమస్యలు, 25 దత్తపదులు, 25 వర్ణనలు, 25 ఆశువులతో పాటు అప్రస్తుత ప్రసంగాలు నిర్వహించనున్నారు. 'మహారాణి ఆదిలక్ష్మీదేవి ప్రాంగణం'లో జరిగే ఈ సాహితీ వేడుకకు 9, 10వ తరగతుల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

దీపావళి వేడుకలు సురక్షితంగా జరుపుకోండి.. అత్యవసరమైతే 112కు డయల్ చేయండి

బాణసంచా, విద్యుత్ అలంకరణలతో అప్రమత్తంగా ఉండాలి

అగ్ని ప్రమాదాలు, గాయాలు, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ల నివారణకు టీజీఐసీసీ సూచనలు

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

దీపావళి పండుగను ప్రజలంతా సురక్షితంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీ) సూచించింది. బాణసంచా కాల్చే సమయంలో, విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదాలు, గాయాలు, పేలుళ్లు, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్లు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం.

దీపావళి వేడుకల సమయంలో అగ్ని ప్రమాదం, ప్రమాదం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే 112 నంబర్‌కు డయల్ చేయాలని టీజీఐసీసీ తెలిపింది. తెలంగాణ అత్యవసర స్పందన సహాయక వ్యవస్థ (ఈఆర్ఎస్ఎస్) నిరంతరం 24 గంటల పాటు పనిచేస్తూ పోలీస్, అగ్నిమాపక, వైద్య సేవల సహాయాన్ని సమన్వయం చేస్తుందని వెల్లడించింది.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించడంతో పాటు ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొంది.

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం.

దీపావళి వేడుకల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని, బాణసంచా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని టీజీఐసీసీ సూచించింది. ప్రజలందరికీ సురక్షితమైన, సంతోషకరమైన దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసింది.

నిర్లక్ష్యం చేస్తే సంబరం కాస్తా విషాదం

●సురక్షిత దీపావళే నిజమైన దీపావళి.

●పసర ఎస్సై తాజుద్దీన్.

ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (పీపుల్స్ న్యూస్)

దీపావళి అంటేనే వెలుగులు... ఆనందం... సంబరం... కానీ ఒక్క క్షణం నిర్లక్ష్యం చాలు, ఆ సంబరం కాస్తా కన్నీటిగా మారడానికి... అందుకే ఈ దీపావళిని సురక్షితంగా, జాగ్రత్తగా జరుపుకోవాలని గోవిందరావుపేట మండల ప్రజలకు పసర ఎస్సై తాజుద్దీన్ గట్టిగా హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ రోజు ఉత్సాహంలో పడి జాగ్రత్తలు మర్చిపోతే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, చిన్నపాటి పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని స్పష్టం చేశారు.

టపాసులు కాల్చే ముందు ఇది గుర్తుపెట్టుకోండి...

సింథటిక్, నైలాన్ దుస్తులు వేసుకుని టపాసులు కాల్చడమంటే ప్రమాదాన్ని ఆహ్వానించడమేనని అన్నారు. ఒంటికి అంటుకునే దుస్తులకు దూరంగా ఉండి, ఒంటికి సరిపడే కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని గట్టిగా సూచించారు.ఇళ్ల మధ్య, విద్యుత్



వైర్ల కింద, వాహనాల పక్కన బాణసంచా కాల్చడం వద్దని హెచ్చరించారు. ఇళ్లు, వైర్లు, వాహనాలు లేని విశాలమైన బహిరంగ ప్రదేశంలోనే టపాసులు కాల్చాలని తేల్చి చెప్పారు.

పిల్లల విషయంలో అస్సలు నిర్లక్ష్యం వద్దు...

చిన్నపిల్లలను ఒంటరిగా టపాసులు కాల్చనివ్వడం అంటే ప్రమాదానికి వదిలేయడమేనని అన్నారు. పెద్దలు పక్కనే ఉండి కంటికి రెప్పలా చూసుకోవాలని, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు.

కాలితే ఏం చేయాలి..?

కాలిన గాయాలైతే తొందరపడి సబ్బు, ఐస్ వాడి గాయాన్ని మరింత పెంచుకోవద్దని అన్నారు. వెంటనే 15-20 నిమిషాల పాటు చల్లటి నీటి కింద గాయాన్ని ఉంచాలని, గాయం తీవ్రంగా ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.అత్యధికంగా బాణసంచా కాల్చి దట్టమైన పొగను సృష్టిస్తే శ్వాసకోశ సమస్యలు తప్పవని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అస్తమా రోగులు ఇబ్బంది పడతారని హెచ్చరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా భయపడవద్దని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 108 అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయని, వెంటనే 108 కు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని గోవిందరావు పేటమండల ప్రజలకు పిలుపునిచ్చారు.

దీపావళి పండుగ ఐక్యతకు ప్రతీక -- సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్

కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్‌కు దీపావళి శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

దీపావళి పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన గ్రేటర్ హైదరాబాద్ మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్ అన్నారు. దీపావళి పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్‌ను కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు. మతాలకు అతీతంగా పండుగలు ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నయీమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

దీపావళి వేడుకలు ఆనందంగా జరుపుకోవాలి.. చిన్నారుల భద్రతకు పెద్దలు బాధ్యత వహించాలి!

తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు -- కే. శ్రవణ్ కుమార్



హైదరాబాద్, నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

దీపావళి పండుగ వెలుగులు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పీపుల్స్ న్యూస్, ప్రజా వీక్షణం తెలుగు దినపత్రిక చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే. శ్రవణ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భ ంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాం క్షలు తెలియజేశారు.దీపావళి వేడుకల సమయంలో చిన్నపిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. టపాసుల పట్ల పిల్లలకు ఆసక్తి ఎక్కువగా ఉంటుందని, ఆ ఉత్సాహంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల పిల్లలను బాణసంచా కాల్చే సమ యంలో ఒంటరిగా వదిలే యకుండా పెద్దలు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.పిల్లలు టపాసులు కాల్చేట ప్పుడు తగిన జాగ్రత్తలు పాటించేలా చూడాలని, ప్రమాదకరమైన బాణసంచాకు దూరంగా ఉంచా లని సూచిం చారు. పండుగ ఆనందం ప్రమాదంగా మారకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉం డాలని పేర్కొ న్నారు.పిల్లల నవ్వులు, కుటుంబాల సంతోషాలే పండుగకు నిజమైన వెలుగులని, పెద్ద ల అప్రమ త్తతతోనే చిన్నారులకు సురక్షితమైన దీపావళి అందించగలమని కే. శ్రవణ్ కుమార్ తెలిపారు.

డిఫెన్స్ మద్యం అక్రమ దందాలో భార్యాభర్తలు

హైదరాబాద్, నవంబర్ 7: నగరంలోని ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాజీ సైనికుల కోటా మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డిఫెన్స్ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈరోజు(శనివారం) ఆల్వాల్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ. 2.11 లక్షలు ఉంటుందని అంచనా.

భవిష్యత్ తరాలకు విజ్ఞాన గని నేలకొండపల్లి







ఖమ్మం/నేలకొండపల్లి/నవంబర్ 07/(పీపుల్స్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాలు శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, చొరవతో నేలకొండపల్లి లోని బౌద్ధ స్తూపం ఆరామం అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా దృష్టి పెట్టి పనులు చేయ పూనుకున్నారు అలాగే ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర నేతృత్వంలో ఆర్కియాలజీ అధికారులను సమన్వయపరిచి చరిత్ర ఆనవాళ్లను కనిపెట్టే పనిలో భాగంగా తెలంగాణ పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ అర్జున్ రావు.పి. నాగరాజు లు , అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, బి గంగాదేవి, సైట్ సూపర్వైజర్ అశ్విన్ కుమార్, పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, గ్రీన్ వే ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన బౌద్ధ స్తూపం పరిసర ప్రాంతాల్లో చరిత్రను గూర్చిన ఆనవాళ్లను వెలికి తీసేందుకు తవ్వకాలు చేపట్టారు ముఖ్యంగా పురవస్తు శాఖ బౌద్ధ చరిత్రను గూర్చి పరిశోధన తీరును పరీక్షించడానికి జాతీయ ఆర్కియాలజీ డైరెక్టర్ షిండే విచ్చేసి ఆర్కియాలజీ బృందం పరిశోధన పరిశీలించి అభినందించారు. అధికారి షిండే మాట్లాడుతూ... నేలకొండపల్లి ఒక నగర మణిహారమని, ఇక్కడ గుప్తుల కాలం, రోమన్ కాలం నాటి, నాగరికత ఉందన్నారు.దక్షిణ భారతదేశంలో అతిపెద్ద బౌద్ధ స్తూపం ఇక్కడ ఉండడం ఎంతో విశిష్టం అని ఇటువంటి స్తూపాన్ని సంరక్షించుకోవాలని, స్తూపం అభివృద్ధి అయితే ఈ ప్రాంతం ఇంకా వెలుగులోకి వస్తుందని, భావితరాలకు చరిత్ర తెలియజేయాలని, మ్యూజియం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు చరిత్ర తెలియజేస్తే వారు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగమవుతారని ఆయన అన్నారు. నేను చూసిన అంశాలను కలెక్టర్ గారికి తెలియపరుస్తానని, అర్జున్ రావు నాగరాజు టీం ఇక్కడ చరిత్ర ఆధారాలను రెండు రోజుల్లోనే సేకరించిన విధానాన్ని బట్టి, ఈ ప్రాంతం గొప్ప పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నూతన కార్యవర్గం ఏర్పాటు

●సెక్రటరీ జనరల్‌గా ఎం. గౌతమ్ రెడ్డి నియామకం

●ట్రాఫిక్, సైబర్ భద్రత, మహిళా రక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు










హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ పోలీస్, పౌర సమాజం సంయుక్తంగా నిర్వహిస్తున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్సీ) నూతన కార్యవర్గం కొలువుదీరింది. సంస్థ కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడంతో పాటు, నగర భద్రతకు సంబంధించిన కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు నూతన సెక్రటరీ జనరల్‌తో పాటు వివిధ విభాగాలకు సంయుక్త కార్యదర్శులను నియమించారు. పారిశ్రామిక, సాంకేతిక, మానసిక ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, మహిళా సాధికారత, సామాజిక సేవా రంగాల్లో అనుభవం కలిగిన ప్రముఖులకు బాధ్యతలు అప్పగించారు.

సెక్రటరీ జనరల్‌గా గౌతమ్ రెడ్డి.

హెచ్‌సీఎస్సీ నూతన సెక్రటరీ జనరల్‌గా రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, సీఐఐ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్ ఎం. గౌతమ్ రెడ్డి నియమితులయ్యారు. పర్యావరణ సేవలు, వ్యర్థాల నిర్వహణ, మౌలిక సదుపాయాల రంగాల్లో 30 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన ఆయన సంస్థాగత నిర్మాణం, భద్రతా కార్యక్రమాల సమన్వయంలో కీలక పాత్ర పోషించనున్నారు.

వివిధ విభాగాలకు నూతన కార్యదర్శులు.

ట్రాఫిక్ ఫోరం సంయుక్త కార్యదర్శిగా అడెప్ట్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ మహీప్ సింగ్ థాపర్, యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్‌కు ఆశా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్రశేఖర్, సీనియర్ సిటిజన్స్ ఫోరమ్‌కు జెటాటెక్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్ రాచకొండ నియమితులయ్యారు.సైబర్ సెక్యూరిటీ ఫోరమ్‌కు డాక్టర్ అనిల్ రాచమల్ల, ఫిజికల్ సేఫ్టీ ఫోరమ్‌కు డాక్టర్ హర ప్రసాద్ పాండా, సీఎస్సార్ ఫోరమ్‌కు ట్రూజోన్ సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ భవానీ సురేష్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆపరేషన్స్ విభాగం హెడ్‌గా టీసీఎస్ ఆదిభట్ల సెక్యూరిటీ హెడ్ కమాండర్ శ్రీనివాస్ రెడ్డి, విమెన్ ఫోరమ్‌కు ఖ్యాతి నరవణే, ఎన్జీవోల సమన్వయకర్తగా విశాల్ ఆర్య నియమితులయ్యారు.

పోలీస్--పౌర భాగస్వామ్యానికి మరింత బలం.

నూతన కార్యవర్గం ద్వారా హైదరాబాద్ సిటీ పోలీస్, కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల మధ్య సమన్వయం మరింత బలోపేతం కానుంది. మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, భౌతిక భద్రత, వృద్ధుల సంక్షేమం వంటి అంశాలపై ఆయా విభాగాలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు చేయనున్నాయి.హైదరాబాద్ సీపీ, హెచ్‌సీఎస్సీ చైర్మన్ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. గతంలో సెక్రటరీ జనరల్‌గా విశిష్ట సేవలందించిన సి. శేఖర్ రెడ్డితో పాటు, పూర్వ సంయుక్త కార్యదర్శుల సేవలను కొనియాడారు. ట్రాఫిక్ విభాగంలో రాజశేఖర్ రెడ్డి, సైబర్ విభాగంలో ప్రవీణ్ కుమార్ తంగెళ్ల, ఫిజికల్ సేఫ్టీలో లెఫ్టినెంట్ కల్నల్ కె.ఎస్. రావు, యాంటీ నార్కోటిక్స్‌లో కేజీఎస్ఎస్ శ్రీకాంత్, సీఎస్సార్ విభాగంలో ప్రశాంత్ కుమార్ అందించిన సేవలను ప్రశంసించారు.వారి హయాంలో అమలు చేసిన మార్గదర్శక (కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్ ప్రోగ్రామ్), స్ట్రీ సమ్మిట్ 2.0, హ్యాక్ 2.0, ట్రాఫిక్ సమ్మిట్, స్పందన ఈవీ వాహనాలు, మహిళా హాస్టళ్లు, పీజీలలో భద్రతా తనిఖీల కోసం చేపట్టిన సురక్షా నివాస్, సీసీటీవీ ప్రాజెక్టులు నగర భద్రతలో కీలక మైలురాళ్లుగా నిలిచాయని పేర్కొన్నారు.

నగర భద్రతే ప్రధాన లక్ష్యం.

హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ హైదరాబాద్ సిటీ పోలీస్, పౌర సమాజం మధ్య వారధిగా పనిచేసే లాభాపేక్షలేని సంస్థ. ప్రజలు, వ్యాపార సంస్థలు నిర్భయంగా జీవిస్తూ అభివృద్ధి చెందేలా సురక్షిత వాతావరణాన్ని కల్పించడం దీని ప్రధాన లక్ష్యం. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో పోలీస్--పౌర భాగస్వామ్యాన్ని మరింత విస్తరించి, నగర భద్రతకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లనున్నారు.

నకిలీ ఐఫోన్లు, ఆపిల్ వాచీలతో మోసం.. నిందితుడి అరెస్ట్!

●ఒరిజినల్ పేరుతో క్లోన్ వస్తువుల విక్రయం..

ప్రజలను బురిడీ కొట్టించిన వైనం

●ఒకరి అరెస్ట్.. మరో నిందితుడు పరారీలో





హైదరాబాద్‌లోని మలక్‌పేట్ సైడ్‌నగర్‌లో నివాసముంటుండగా,

సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

ఒరిజినల్ ఆపిల్ ఉత్పత్తుల పేరుతో నకిలీ ఐఫోన్లు, ఆపిల్ వాచీలు, ఇయర్‌బడ్స్ విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న నిందితుడిని రాయదుర్గం పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులను అసలైనవిగా నమ్మించి అమాయక వినియోగదారులను మోసగిస్తున్న వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.1267/2026 కేసులో అల్తమాష్ (26) అనే నిందితుడిని నవంబర్ 7న అరెస్ట్ చేశారు. నిందితుడు అతని స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లా మురాద్‌నగర్‌గా పోలీసులు వెల్లడించారు.

నకిలీ వస్తువుల విక్రయంతో మోసం.

దర్యాప్తులో నిందితుడు నకిలీ, క్లోన్ చేసిన ఐఫోన్లు, ఆపిల్ వాచీలు, ఇయర్‌బడ్స్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను ఒరిజినల్‌గా నమ్మించి విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ విధంగా ప్రజలను మోసం చేస్తూ అక్రమ విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

వస్తువుల స్వాధీనం.

నిందితుడి వద్ద నుంచి పోలీసులు రెండు ఐఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఒకటి నకిలీ ఐఫోన్‌గా గుర్తించారు. అదేవిధంగా నాలుగు నకిలీ ఆపిల్ వాచీలు, స్మార్ట్ వాచీలు, ఏడు నకిలీ ఇయర్‌బడ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఈ వ్యవహారంలో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన ఆవేష్ ఖాన్ అనే మరో నిందితుడు కూడా పాల్గొన్నట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం అతను పరారీలో ఉండగా, అతని ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

న్యాయస్థానానికి నిందితుడి తరలింపు.

అరెస్టు చేసిన అల్తమాష్‌ను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఏసీపీ మాదాపూర్ డివిజన్ మార్గదర్శకత్వంలో, రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రామిరెడ్డి, క్రైమ్ సిబ్బంది సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని పట్టుకున్నారు.నిందితుడి అరెస్టులో కీలకంగా వ్యవహరించిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రామిరెడ్డి, క్రైమ్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

దాదాపూర్ లో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



దోమ, నవంబర్ 08

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో మొదటి సంగ్రహణాత్మక మదింపు (ఎస్ ఏ 1) పరీక్ష ఫలితాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. నవంబరు నెలను 100 శాతం హాజరు నెలగా ప్రభుత్వం ప్రకటించినందున, పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపి 100 శాతం హాజరు అయ్యేలా చూడాలని ఉపాధ్యాయులు కోరారు. నెల చివర 100 శాతం హాజరు సాధించిన విద్యార్థులకు డిసెంబర్ నెలలో బహుమతులు అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య తెలిపారు. అలాగే పాఠశాలకు చెందిన యాదగిరికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, హరికకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారిని, పాఠశాల ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు సంధ్యారాణి, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు రాజేష్, సద్గుణ, కృష్ణవేణి పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.. పిల్లల భద్రతే తల్లిదండ్రుల బాధ్యత!

●బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలి

●చిన్నారులను ఒంటరిగా టపాసులు కాల్చనివ్వకండి.. ప్రమాదాలకు దూరంగా ఉండండి

●సూరారం సీఐ బాలరాజు సూచనలు

సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్

దీపావళి పండుగను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సూరారం పోలీస్ స్టేషన్ సీఐ బాలరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అయితే పండుగ సంబరాల వేళ ప్రజలు ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ఆనందంగా జరుపుకోవాల్సిన వేడుకల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని సీఐ బాలరాజు పేర్కొన్నారు. పిల్లలు బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పక్కనే ఉండాలని, చిన్నారులను ఒంటరిగా టపాసులు కాల్చేందుకు అనుమతించకూడదని సూచించారు.



పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

టపాసులు కాల్చేటప్పుడు ముఖానికి, కళ్లకు, చేతులకు గాయాలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బాణసంచా కాల్చేందుకు ఖాళీ ప్రదేశాలను ఎంచుకోవాలని, ఇళ్లలో, వాహనాల సమీపంలో, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో టపాసులు కాల్చవద్దని సూచించారు. మండని టపాసుల దగ్గరకు వెంటనే వెళ్లి పరిశీలించకూడదని, వాటిని తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు.

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలే రక్షణ.

పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు అందుబాటులో ఉంచకూడదని, బాణసంచాను విద్యుత్ వైర్లు, గ్యాస్ సిలిండర్లు, మండే వస్తువులకు దూరంగా భద్రపరచాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం తగ్గించేలా బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, పండుగ వేళ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సహకరించాలని సీఐ బాలరాజు విజ్ఞప్తి చేశారు. దీపావళి వేడుకలు ప్రమాదరహితంగా, ఆనందంగా సాగాలని, ప్రతిఇంటా సంతోషాల వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షించారు.

ఎండిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి...

- పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్ డిమాండ్



కొందుర్గు, నవంబర్ 08 : రంగారెడ్డి జిల్లా, కొందుర్గు మండలం, పర్వతాపూర్ గ్రామంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోతున్న పంట పొలాలను గ్రామ సర్పంచ్ బోయ అశోక్, వ్యవసాయ విస్తరణాధికారి వాసవి శుక్రవారం పరిశీలించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు పడక, ఎంతో కష్టపడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్, వ్యవసాయ విస్తరణాధికారితో కలిసి పొలాలను సందర్శించి పంట నష్టాన్ని ప్రత్యక్షంగా గమనించారు. ఆరుగాలం శ్రమించిన రైతులకు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్ర నష్టం కలగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించాలని కోరారు. పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయినందున, ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొందుర్గు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అరుణ, వార్డు సభ్యుడు మరాఠి సురేష్, రైతులు ఏడ్ల గాలయ్య, కర్రోళ్ల కుమార్, ఎల్లా రాజు పాల్గొన్నారు.

టపాసుల వెలుగుల వెనుక ప్రమాదాలు వద్దు.. జాగ్రత్తలే నిజమైన పండుగ వెలుగులు!

●చిన్నారుల చేతుల్లో బాణసంచా.. తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి

●ఆనందం కోసం ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దు

●తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాయదుర్గం సీఐ తోట భూపతి

సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

దీపాల వెలుగులు ఇంటింటా ఆనందాన్ని నింపాలి.. టపాసుల మోతలు ఎవరి కంట కన్నీరు తెప్పించకూడదు.. పండుగ సంబరాలు ప్రమాదాలకు కారణం కాకూడదు.. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉంటేనే దీపావళి వేడుకలకు నిజమైన అర్థం ఉంటుందని రాయదుర్గం పోలీస్ స్టేషన్ సీఐ తోట భూపతి అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను ఆనందంగా, అప్రమత్తంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి వచ్చిందంటే చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తుందని, ముఖ్యంగా పిల్లలు టపాసులు కాల్చేందుకు ఎంతో ఆసక్తి చూపుతారని అన్నారు. అయితే పిల్లల ఆనందం కోసం తల్లిదండ్రులు వారి భద్రతను విస్మరించకూడదని హితవు పలికారు. చిన్నారులు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు.



ఒక్క క్షణం నిర్లక్ష్యం.. జీవితాంతం బాధ.

బాణసంచా కాల్చే సమయంలో తగిన దూరం పాటించాలని, చేతిలో టపాసులు పట్టుకొని కాల్చకూడదని, మండని బాణసంచాను మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. కళ్లకు రక్షణగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి బకెట్, ఇసుక వంటి వాటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇళ్ల సమీపంలో, వాహనాల దగ్గర, విద్యుత్ తీగల కింద టపాసులు కాల్చడం ప్రమాదకరమని తెలిపారు.

పిల్లల నవ్వులే పండుగకు అసలైన వెలుగులు.

పిల్లలకు పండుగ ఆనందాన్ని అందించడంతో పాటు భద్రతపై అవగాహన కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని సీఐ భూపతి పేర్కొన్నారు. అధిక శబ్దం వచ్చే బాణసంచాతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడేవారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. పర్యావరణానికి హాని కలగకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు.పండుగ వేళ పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రజలు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరియాలని, ప్రమాదాలకు తావులేని సురక్షిత దీపావళిని అందరూ జరుపుకోవాలని సీఐ తోట భూపతి ఆకాంక్షించారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఇందిరమ్మ ఇళ్లు..

- మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి



వికారాబాద్, నవంబర్ 08 () :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశాల మేరకు 10 వ వార్డు అనంతగిరిపల్లిలో “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ -- “ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో వికారాబాద్‌లోని పేదల జీవితాల్లో వెలుగులు నిండాయి. అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ప్రత్యేక చొరవతో వికారాబాద్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇంకా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాని అర్హులు ఎవరైనా ఉంటే స్థానిక కౌన్సిలర్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు. 2వ విడత ఇందిరమ్మ ఇండ్లు సిద్ధంగా ఉన్నాయి” అని తెలిపారు. ?అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహా రెడ్డి, హౌసింగ్ ఏఈ శివ శంకర్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ రెడ్డియా నాయక్, డైరెక్టర్ రాజు నాయక్, రెడ్డి శేఖర్, నాగరాజు, సోషల్ మీడియా నందు, కురువ శీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే ఆనంద దీపావళి - టపాసులు కాల్చేటప్పుడు ఈ జాగ్రత్తలు మేలు

హైదరాబాద్:దీపావళి పండుగ రానే వచ్చింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు టపాసులు కాల్చుతూ ఆనందంగా వేడుక చేసుకునేందుకు చాలా మంది నగరవాసులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే బాణాసంచాతో కళ్ల భద్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ నవ్య చెరుకూరి తెలిపారు.టపాసులు కాల్చేటప్పుడు కంటి భద్రత, ప్రథమ చికిత్స గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. దీపావళి పండుగ రోజు 24 గంటల పాటు పని చేసేలా ఎల్వీప్రసాద్ ఐ ఆస్పత్రితో పాటు, సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో కూడా అత్యవసర విభాగాలను ఏర్పాటు చేస్తున్నారు.బాణాసంచాతో (టపాసులు) సంభవించే కంటి గాయాలు తొలుత చిన్నవిగా కనిపించినప్పటికీ కొన్నిసార్లు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని డాక్టర్ నవ్య చెరుకూరి తెలిపారు. కార్నియా పూర్తిగా దెబ్బ తినడం, కంటి లోపల రక్తస్రావం, గాయం కారణంగా వచ్చే శుక్లాలు (ట్రామాటిక్ క్యాటరాక్ట్), రెటీనా దెబ్బ తినడం లాంటి తీవ్ర పరిమాణాలు ఎదురవుతాయన్నారు. శాశ్వతంగా కంటి చూపు కోల్పోయే ప్రమాదం సైతం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.



రాష్ట్రంలోని మరో 4 కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ - త్వరలోనే నోటిఫికేషన్



హైదరాబాద్:అల్పాదాయ వర్గాల (ఎల్ఐజీ)కు అందించే ఇందిరమ్మ ఇళ్ల టవర్స్? పథకాన్ని రాష్ట్రంలోని ప్రధాన నగరాలకూ విస్తరించాలని సర్కారు నిర్ణయించింది. హైదరాబాద్ కోర్? పరిధిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్? ఇళ్ల నిర్మాణం మాదిరిగానే వరంగల్, కరీంనగర్?, నిజామాబాద్?, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా టవర్స్? నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. 480 ప్లాట్ల చొప్పున నిర్మించేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్? పరిధిలో ఇందిరమ్మ టవర్స్? నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపుపై వరంగల్?, హనుమకొండ జిల్లాల రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు.హైదరాబాద్ క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో టవర్స్ నిర్మాణం చేపట్టారు. గ్రేటర్ వరంగల్?లో మాత్రం జీ+5 అంతస్తుల్లో నిర్మించనున్నారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలతో పాటు 42 విలీన గ్రామాలకు వర్తించనుంది. ఎంపికైన లబ్ధిదారులకు ఉచితంగా స్థలాన్ని కేటాయించడంతో పాటు నిర్మాణానికి అయ్యే ఖర్చులో రూ.5 లక్షలను ప్రభుత్వం రాయితీపై అందిస్తుంది. మిగతా ఖర్చును లబ్ధిదారులే భరించాల్సి ఉంటుంది.మొత్తం 30 వేలకు పైగా దరఖాస్తులువరంగల్? మహానగరపాలక సంస్థ పరిధిలో రెండు పడకగదుల ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 30 వేలకు పైగానే ఉంటారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎల్-2 కోసం వీరు వేచి చూస్తున్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా 20 వేల మంది ఇందిరమ్మ ఎల్?-2 లో ఉన్నారు. వీరిలో నిబంధనల ప్రకారం ఇంటింటి సర్వే చేపడితే 10 నుంచి 12 వేల మంది ఎంపికయ్యే అవకాశాలున్నాయి.దూపకుంటలో 2 వేలు, తిమ్మాపూర్ 320, దేశాయిపేటలో 200, పైడిపల్లిలో 70 ఇళ్ల సిద్ధంగా ఉన్నాయి. గతేడాది నుంచి లబ్ధిదారులు వేచి చూస్తున్నారు.తూర్పులో ఇళ్ల కేటాయింపు తరచూ వాయిదా పడుతోంది. లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటి సర్వే కూడా పూర్తైంది.దీపావళిలోగా నోటిఫికేషన్ జారీక్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో టవర్స్ నిర్మాణం చేపడుతుండగా ఈ నాలుగు కార్పొరేషన్లలో మాత్రం జీం5 అంతస్తుల్లో నిర్మించనున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో స్థలాలను గుర్తించారు. క్యూర్ పరిధిలోని టవర్స్? ఇళ్ల ఎంపిక తరహాలోనే ఇతర ప్రాంతాల్లో విధివిధానాలు, అర్హతలు ఖరారు చేయాలని అధికారులు భావిస్తున్నారు.క్యూర్? పరిధిలో ఇందుకు రూ.6 లక్షలు చొప్పున లబ్ధిదారులు చెల్లిస్తుండగా ఈ నాలుగు ప్రాంతాల్లో మాత్రం కొంచెం తక్కువగా వాటాను నిర్ణయించే అవకాశం ఉంది. ఇక్కడ ఎంపిక పూర్తయిన తర్వాత మిగతా జిల్లాకేంద్రాల్లోనూ ఇందిరమ్మ టవర్స్?ను నిర్మించే అవకాశం ఉంది.రాష్ట్రంలో నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని, త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

మైనింగ్ రంగంలో అమెరికన్ సంస్థలతో పని చేసేందుకు సిద్ధం : సింగరేణి యాజమాన్యం

హైదరాబాద్:కీలక ఖనిజరంగంలో అమెరికన్ సంస్థలతో పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. సింగరేణి ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్, జియో సైన్స్ ల్యాబొరేటరీ సౌకర్యాలు, కీలక ఖనిజ విస్తరణపై యూఎస్ కాన్సులేట్ బృందానికి సింగరేణి అధికారులు వివరించారు. కీలక ఖనిజ రంగంలో సాంకేతిక, ఉమ్మడి భాగస్వామ్యం తదితర అంశాలపై హైదరాబాద్ అమెరికన్ కాన్సులేట్?కు చెందిన పొలిటికల్, ఎకనామిక్ చీఫ్ మెరెడిత్ మెజ్లర్ సారథ్యంలోని ఉన్నత స్థాయి అధికారుల బృందం సభ్యులు సింగరేణి భవన్?లో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతితో సమావేశమయ్యారు.

పలు సంస్థలతో పన చయడానికి అవకాశాలు

సింగరేణి సంస్థతో పలు వ్యాపార సంబంధ అంశాలు, అవకాశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. మైనింగ్ రంగంలో అపార అనుభవం గల సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించిందని, ఇప్పటికే పలు దేశాలతో ఉమ్మడి భాగస్వామ్యం, సాంకేతిక సహకారంపై చర్చిస్తోందని సంస్థ చైర్మన్ వివరించారు. దీనిపై అమెరికన్ బృందం సభ్యులు తమ దేశంలో కీలక ఖనిజ రంగంలో ఉన్న పలు సంస్థలతో కలిసి పని చేయడానికి అవకాశాలు ఉన్నాయని వివరించారు.

సింగరేణికి ఆహ్వానం

సింగరేణిసంస్థ ఇటీవల కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన జియో సైన్స్ ల్యాబొరేటరీలో ఉన్న సౌకర్యాలు, ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ లో దాగి ఉన్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటి అంశాలపై కూడా అమెరికన్ బృందం ఆసక్తి చూపించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రోత్సాహం, సహకారంతో సింగరేణి కీలక ఖనిజ రంగంలో ముందుకు వెళ్తోందని సింగరేణి సీఎండీ పేర్కొన్నారు. కీలక ఖనిజ రంగంలో విదేశీ పెట్టుబడులను, సాంకేతిక, పరిశోధన సంస్థల భాగస్వామ్యాన్ని సింగరేణి సంస్థ కోరుతోందని వివరించారు. అమెరికాలో పలు సంస్థలు ఇటువంటి ఆసక్తిని కలిగి ఉన్నాయని కాన్సులేట్ సభ్యులు తెలియజేశారు ఏప్రిల్?లో అమెరికాలో జరిగే కీలక ఖనిజ సదస్సులో పాల్గొనవలసిందిగా సింగరేణిని ఆహ్వానించారు.

నీటిని వినియోగించుకునే అవకాశం

నేటి ఆధునిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో డాటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను శోధిస్తున్నామని, తెలంగాణలో సింగరేణి ప్రాంతంలో కూడా వీటి ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని అమెరికన్ ప్రతినిధులు తెలిపారు. మూతపడిన ఓపెన్ కాస్ట్ గనులను సద్వినియోగం చేసేందుకు సింగరేణి పలు ప్రాంతాల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, డాటా సెంటర్లకు పీక్ అవర్స్?లో నిరంతరాయ విద్యుత్ అందించటం కోసం ఈ ప్లాంట్?లు ఉపయోగపడతాయని సింగరేణి అధికారులు వివరించారు. తగిన పెట్టుబడి, భాగస్వామ్యంతో ఈ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అలాగే సమీపంలో గోదావరి నది నుండి కూడా నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే పలు అమెరికన్ కంపెనీలు డాటా సెంటర్?లు ఏర్పాటు చేశాయని, మరికొన్ని కంపెనీలు కూడా వీటి ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని, తెలంగాణ ప్రాంతంలో ఉన్న సౌకర్యాలు వీటి ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లు అమెరికన్ కాన్సులేట్ సభ్యులు వివరించారు. అనంతరం సింగరేణి చైర్మన్ అమెరికన్ బృందాన్ని సింగరేణి గనులను, జియో సైన్స్ ల్యాబ్?ను సందర్శించాలని ఆహ్వానించారు. ఈ సమావేశంలో అమెరికన్ కాన్సులేట్ బృందానికి చెందిన పొలిటికల్, ఎకనామిక్ చీఫ్ మెరెడిత్ మెజ్లర్, పొలిటికల్, ఎకనామిక్ స్పెషలిస్ట్?లు శ్రీమతి కరి, శిబా త్రిపాఠి, కమర్షియల్ స్పెషలిస్ట్ సునేల్ కుమ్మర్, సింగరేణి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

పండుగ వెలుగుల్లో ప్రమాదాలకు చోటివ్వొద్దు!

- దీపావళి సంబరాల్లో చిన్నారుల భద్రత మరువకండి
- టపాసుల విషయంలో తల్లిదండ్రులదే కీలక బాధ్యత
- తెలుగు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జగద్గిరిగుట్ట సీఐ ఎన్. నరేష్



సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం, బాణసంచా కాల్చడం మాత్రమే కాదు.. కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకునే పండుగ. ఆ ఆనందం ప్రమాదాల కారణంగా ఆవిరి కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. నరేష్ సూచించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సీఐ నరేష్ మాట్లాడుతూ.. పండుగ వేళ పిల్లల్లో ఉండే ఉత్సాహాన్ని అర్థం చేసుకోవాలని, అదే సమయంలో వారి భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు దగ్గరుండి పర్యవేక్షించాలని, పెద్దల సమక్షంలోనే బాణసంచా వినియోగించేలా చూడాలని సూచించారు.

చిన్నారుల ఆనందం.. పెద్దల బాధ్యత.

పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా

ఆనందం హద్దులు దాటితే ప్రమాదమే!

బాణసంచా కాల్చేటప్పుడు ఖాళీ ప్రదేశాలను ఎంచుకోవాలని, చేతిలో టపాసులు పట్టుకొని కాల్చడం, మండని టపాసులను మళ్లీ వెలిగించడం వంటి పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వదులుగా ఉండే దుస్తులు ధరించి టపాసులు కాల్చకూడదని, అగ్నిప్రమాదాలు సంభవించకుండా నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. చిన్నారులకు అగ్గిపెట్టెలు, లైటర్లు అందకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.

ఇతరుల ఆనందానికి భంగం కలిగించవద్దు.

అధిక శబ్దంతో కూడిన బాణసంచా వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు, పెంపుడు జంతువులు ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఇతరులకు అసౌకర్యం కలగకుండా, పర్యావరణానికి హాని తగ్గించే విధంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

ప్రజల రక్షణే పోలీసుల ప్రాధాన్యత.

పండుగ సమయంలో ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సీఐ ఎన్. నరేష్ విజ్ఞప్తి చేశారు. ఒకరి నిర్లక్ష్యం మరొకరి కుటుంబంలో విషాదాన్ని నింపకూడదని, అప్రమత్తతతోనే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సురక్షితంగా, సంతోషంగా దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షించారు.

పండుగ పూట అప్రమత్తతే అసలైన రక్షణ.. ప్రజల భద్రతకు పెద్దపీట!

- దీపావళి వేడుకలు సంతోషాల వెలుగులు నింపాలి.. ప్రమాదాలకు దారితీయకూడదు
- చిన్నారుల చేతుల్లో బాణసంచా ఉంటే పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి
- తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవడంతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పండుగ అంటే సంబరాలు మాత్రమే కాదు.. మన కుటుంబ సభ్యుల క్షేమం, సమాజం పట్ల బాధ్యత కూడా అని ఆయన పేర్కొన్నారు. బాణసంచా కాల్చే సమయంలో తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు టపాసుల విషయంలో అత్యుత్సాహానికి లోనుకాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చిన్నారుల ఆనందం.. పెద్దల బాధ్యత.

పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, చిన్నారులను ఒంటరిగా టపాసులు కాల్చేందుకు అనుమతించకూడదని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే బాణసంచా కాల్చాలని, చేతిలో పట్టుకొని టపాసులు పేల్చడం, పేలని టపాసులను తిరిగి వెలిగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.

నిర్లక్ష్యం వద్దు.. భద్రతే ముఖ్యం.

బాణసంచాను ఇళ్లు, వాహనాలు, విద్యుత్ తీగలు, మండే వస్తువులకు దూరంగా ఉంచాలని, అగ్నిప్రమాదాలు సంభవించకుండా నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రమాదకరమైన బాణసంచా వినియోగించవద్దని, అధిక శబ్దంతో ఇతరులకు ఇబ్బందులు కలిగించకూడదని పేర్కొన్నారు.

ప్రజల రక్షణలో పోలీసుల అప్రమత్తత.

దీపావళి వేడుకల సందర్భంగా ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీజీపీ సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటించి ప్రమాదరహిత దీపావళిని జరుపుకోవాలని, పండుగ వెలుగులు ఏ కుటుంబంలోనూ విషాదాన్ని నింపకూడదని సీవీ ఆనంద్ ఆకాంక్షించారు. ప్రజలందరికీ సురక్షితమైన, సంతోషకరమైన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా విరియాలి.. భద్రత విషయంలో రాజీ వద్దు!

- పండుగ సంబరాల్లో చిన్నారులపై ప్రత్యేక నిఘా పెట్టాలి
- బాణసంచా వినియోగంలో నిర్లక్ష్యం వద్దు.. ప్రమాదాలకు దూరంగా ఉండాలి
- తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి సీపీ సుమతి



మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)

చీకటిని పారద్రోలి వెలుగులు నింపే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభాగ్యాలను తీసుకు రావాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండుగ వేళ కనిపించే చిన్నపాటి నిర్లక్ష్యం ఊహించని ప్రమాదాలకు కారణమవుతుందని అన్నారు. ముఖ్యంగా బాణసంచా కాల్చే విషయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్నారుల చేతుల్లో టపాసులు పెట్టి వదిలేయకుండా,ప్రతిక్షణం వారి పక్కనే ఉండి పర్యవేక్షించాలని తెలిపారు.

సంబరాల మాటున ప్రమాదాలకు తావివ్వొద్దు.

బాణసంచా కాల్చేందుకు జనసంచారం లేని బహిరంగ ప్రదేశాలను ఎంచుకోవాలని, ఇళ్ల సమీపంలో, వాహనాల వద్ద, విద్యుత్ తీగల కింద టపాసులు పేల్చవద్దని సూచించారు. మండని బాణసంచాను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని, టపాసులు కాల్చేటప్పుడు నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పిల్లలు సురక్షితమైన దుస్తులు ధరించేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఇతరుల భద్రత కూడా మన బాధ్యతే.

దీపావళి సంబరాల పేరుతో అధిక శబ్దం చేస్తూ వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడు తున్న వారికి ఇబ్బందులు కలిగించకూడదని కమిషనర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

ప్రశాంతమైన పండుగకు పోలీసులకు సహకరించాలి.

పండుగ సమయంలో ప్రజలు పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని బి. సుమతి విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రతి ఇంటా దీపాల వెలుగులు విరజిమ్మాలని, ప్రతి కుటుంబం క్షేమంగా ఉండాలని, ఆనందమే తప్ప ప్రమాదాలకు చోటులేని దీపావళిని ప్రజలంతా జరుపుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఆకాంక్షించారు.

దీపావళి వేడుకల్లో ఆనందం ఉండాలి.. అజాగ్రత్తకు ఆస్కారం ఉండకూడదు!

●పండుగ సంబరాల పేరుతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దు

●చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

●తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్



హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)
దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, సమాజంలో సంతోషం, సోదరభావం వెల్లివిరియాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను ఉత్సాహంగా జరుపుకోవడంతో పాటు ఇతరుల భద్రత, ప్రశాంతతకు భంగం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ వేళ ప్రతి ఇంటా దీపాల వెలుగులు కనిపించాలి కానీ, నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాల చీకట్లు అలుముకోకూడదన్నారు. ముఖ్యంగా చిన్నారులు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ఆనందం కోసం వారి భద్రతను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.

బాణసంచా వినియోగంలో అప్రమత్తత అవసరం.
టపాసులు కాల్చేందుకు బహిరంగ ప్రదేశాలను ఎంచుకోవాలని, చేతిలో పట్టుకొని బాణసంచా పేల్చడం, పేలని టపాసులను మళ్లీ వెలిగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనాలు, ఇళ్లు, విద్యుత్ తీగలు, మండే వస్తువులకు సమీపంలో బాణసంచా కాల్చకూడదని తెలిపారు. అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను ఎప్పుడూ పెద్దల పర్యవేక్షణలోనే ఉంచాలని పేర్కొన్నారు.

ఇతరుల ప్రశాంతతకు భంగం కలిగించవద్దు.
పండుగ సంబరాల పేరుతో అధిక శబ్దం చేస్తూ వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలిగించకూడదని సీపీ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం, రహదారులపై అల్లరి చేయడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ ప్రాధాన్యత.
దీపావళి వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే 112కు సమాచారం అందించాలని వీసీ సజ్జనార్ సూచించారు. పండుగ అనేది ఆనందాన్ని పంచుకునే సందర్భమని, మన ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకూడదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి ప్రమాదరహిత, ప్రశాంతమైన దీపావళిని జరుపుకోవాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆకాంక్షించారు.

సురక్షిత దీపావళి.. ప్రతి పౌరుడి బాధ్యత!

●పండుగ ఆనందం ప్రమాదంగా మారకూడదు.. జాగ్రత్తలే శ్రీరామరక్ష

●చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

●తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్



సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)
దీపావళి పండుగ అంటే వెలుగులు, ఆనందాలు, కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతకు ప్రతీక అని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభాగ్యాలు నిండాలని ఆకాంక్షించారు. పండుగ వేళ ఆనందంతో పాటు భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి సంబరాల్లో చిన్నారులు చూపించే ఉత్సాహం సహజమని, అయితే వారి భద్రత విషయంలో తల్లిదండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. బాణసంచా కాల్చే సమయంలో పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా పెద్దలు దగ్గరుండి పర్యవేక్షించాలని తెలిపారు.

అప్రమత్తతతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట.
బాణసంచాను బహిరంగ ప్రదేశాల్లోనే కాల్చాలని, చేతిలో టపాసులు పట్టుకొని పేల్చడం, పేలని బాణసంచాను తిరిగి వెలిగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనాలు, ఇళ్లు, విద్యుత్ తీగలు, మండే వస్తువులకు దూరంగా టపాసులు కాల్చాలని తెలిపారు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే వెంటనే స్పందించేలా నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.

మన సంబరాలు.. ఇతరులకు ఇబ్బందులు కాకూడదు.
అధిక శబ్దం చేసే బాణసంచా వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సీపీ సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రహదారులపై ప్రమాదకరంగా ప్రవర్తించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.

ప్రజల భద్రతకు పోలీసుల నిరంతర పర్యవేక్షణ.
దీపావళి వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం అందించాలని డాక్టర్ ఎం. రమేష్ విజ్ఞప్తి చేశారు. పండుగ అనేది ఆనందాన్ని పంచుకునే సందర్భమని, ఒక్కరి నిర్లక్ష్యం మరో కుటుంబానికి విషాదాన్ని మిగల్చకూడదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితమైన దీపావళిని జరుపుకోవాలని, ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు విరజిమ్మాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా నిండాలి.. భద్రతను విస్మరించొద్దు!

●పిల్లల ఆనందం కోసం భద్రతను పణంగా పెట్టవద్దు

●బాణసంచా వినియోగంలో అప్రమత్తత తప్పనిసరి

●తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్



హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 7 (పీపుల్స్ న్యూస్)
చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు ప్రసరించిన ఆనందానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకున్నారు.పండుగ సంబరాల సమయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా చిన్నారులు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, పిల్లల ఉత్సాహం ప్రమాదాలకు కారణం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

సంబరాల్లో నిర్లక్ష్యం వద్దు.
బాణసంచాను బహిరంగ ప్రదేశాల్లోనే కాల్చాలని, చేతిలో పట్టుకొని టపాసులు పేల్చడం, పేలని బాణసంచాను తిరిగి వెలిగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇళ్లు, వాహనాలు, విద్యుత్ తీగలు, మండే వస్తువులకు దూరంగా టపాసులు కాల్చాలని తెలిపారు. అగ్నిప్రమాదాలు జరగకుండా నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

మన ఆనందం ఇతరులకు ఇబ్బంది కాకూడదు.
అధిక శబ్దం చేసే బాణసంచా వల్ల వృద్ధులు, చిన్నారులు, అనా రోగ్యంతో బాధపడుతున్నవారికి ఇబ్బందులు కలగకుండా చూడా లని మహేష్ భగవత్ కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధా న్యతనిస్తూ బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని సూచించారు.

సురక్షిత దీపావళికి అందరూ సహకరించాలి.
ప్రజలు భద్రతా నియమాలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు. ఒక్కరి నిర్లక్ష్యం మరో కుటుంబానికి విషాదాన్ని మిగల్చకూడదని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రమాదరహిత దీపావళిని జరుపుకోవాలని అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ ఆకాంక్షించారు.

గల్ఫ్ బాటలో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు - కన్నీటి సంద్రంలో మునిగిపోయిన కుటుంబాలు



హైదరాబాద్: ఉపాధి కోసం తమ ఇళ్లను, గ్రామాలను విడిచిపెట్టి ఎడారి దేశాలకు చేరుకున్న వలసదారుల జీవితాలు అకస్మాత్తుగా ముగిసిపోతున్నాయి. ఎన్నో ఆశలతో గల్ఫ్ దేశాలలో ఉపాధి చేసుకొని తల్లిదండ్రులకు, భార్యబిడ్డలను బాగా చూసుకుందామనుకునే వారి ఆశలు ఆవిరవుతున్నాయి. తమ అప్పులు తీర్చుకోవడానికి గల్ఫ్ దేశాలకు చేరుకున్న వలసదారులు వారి కుటుంబాలకు కన్నీటిని మిగుల్చుతున్నారు. అక్కడ కొందరు గుండెపోటుతో మరణిస్తుండగా, మరికొందరు రోడ్డు ప్రమాదాలలో, ఇంకొందరు నిర్మాణ రంగంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చనిపోతున్నారు. ఈ ప్రమాదాలు బాధిత కుటుంబాలకు అపారమైన దుఃఖాన్ని కలిగిస్తున్నాయి. ఆదిలాబాద్? జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు ఒకరు దుబాయ్‌లో, మరొకరు టర్కీలో చనిపోయారు. వారిద్దరూ కేవలం రెండు నెలల వ్యవధిలో మరణించడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఉమ్మడి జిల్లా నుంచి 50,000 మందికి పైగా కార్మికులు గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నారు. వీరిలో 40,000 మంది కంపెనీ వీసాలపై ఉండగా, మిగిలిన వారు విజిటింగ్ వీసాలపై వెళ్లి అక్రమంగా పనిచేస్తున్నారు. భవన, ఇతరత్రా నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో జాగ్రత్తగా ఉండేలా చూసుకోవాలి. ఏదైనా ప్రమాదం జరిగితే, పోలీసులకు, అగ్నిమాపక దళానికి, అంబులెన్స్‌కు, స్థానిక రాయబార కార్యాలయ హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించాలి. కుటుంబాన్ని అండగా ఉండామనుకున్నాడుపెంబి మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన పాముల రేణుక-లింగన్న దంపతుల కుమారుడు రవి. పేద కుటుంబానికి చెందిన 22 ఏళ్ల రవి, రెండేళ్ల క్రితం రూ. 2 లక్షలు అప్పుగా తీసుకుని దుబాయ్ వెళ్లాడు. అక్కడ అతను నిర్మాణ కార్మికుడిగా పనిచేశాడు. కొన్ని రోజుల క్రితం అతడు ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడి ప్రాణాలు కోల్పోయాడు. రవి మరణం కుటుంబాన్ని తీవ్ర దుఃఖంలో ముంచేసింది. ఆసరాగా ఉండాల్సిన వాడు అకస్మాత్తుగా మరణం సోనే మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన తోలుకల పద్మ-తిరుపతి దంపతుల కుమారుడు తోలుకల ఆదిత్య. ఐదు నెలల క్రితం ఉపాధి కోసం టర్కీ వెళ్లాడు. 23 ఏళ్ల తోలుకల ఆదిత్య అక్కడ నిర్మాణ కార్మికుడిగా పనిచేశాడు. అక్కడ అతను ప్రమాదవశాత్తు క్రేన్ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని అక్కడి ఆసుపత్రిలో చేర్పించారు. పది తర్వాత అతడు తుదిశ్వాస విడిచాడు. కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన తమ కుమారుడు అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.

అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దు సమస్యలు - పరిష్కారానికి సంయుక్త సర్వే!



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని 2.18 లక్షల ఎకరాల భూముల హక్కుల్లో స్పష్టత లేకపోవడంతో లక్షలాది మంది రైతుల గోస 'అరణ్య' రోదనగానే మారింది. అటవీ- రెవెన్యూ భూ సరిహద్దుల సమస్య కారణంగా బాధిత కుటుంబాలు తమ భూములను వినియోగించుకోలేక ఆర్థికంగా వెనకబడిపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి సర్కారు శ్రీకారం చుట్టడం బాధితుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అటవీ, రెవెన్యూ, సర్వే శాఖలతో రెండు రోజుల క్రితం నిర్వహించిన సమీక్షలో సంయుక్త సర్వే నిర్వహిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనూ ఇలాంటి ప్రయత్నం జరిగినప్పటికీ మధ్యలోనే నిలిచిపోయింది.

సరిహద్దు వివాదాల పరిష్కారంపై దృష్టి
నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలంలో ఏర్పడిన సరిహద్దు వివాదాలను రెవెన్యూశాఖ గతేడాది సెప్టెంబరులో పరిష్కరించింది. 23 వేల ఎకరాల్లోని ఏడు వేల ఎకరాలు అటవీ ప్రాంతంగా, 4,037 ఎకరాలు రెవెన్యూశాఖకు చెందిన భూమిగా తేల్చి అర్హులకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇదేమాదిరి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం అధునాతన రోవర్లు, టెక్నాలజీని సిద్ధం చేస్తున్నారు. జీపీవోల, లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు వినియోగించుకుంటారు. సర్వే నంబర్లు లేనిచోట్ల కొత్తవాటిని కేటాయించనున్నారు. ఒకే సర్వే నంబర్లో పలు భూములు ఉన్నట్లయితే సబ్ డివిజన్ నంబర్లు కేటాయిస్తారు. అనంతరం పాస్?బుక్?లు మంజూరు చేస్తారు.

ఆధునిక పద్ధతుల్లో పూర్తిస్థాయి సర్వే
ఎన్నో సంవత్సరాలుగా హక్కులు లేకుండా ఉన్న పేదలు, గిరిజనుల సమస్యలు తీర్చాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అటవీ- రెవెన్యూ, పట్టా సరిహద్దుల లెక్క తేలితే ఆ రైతులకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సాయం నేరుగా అందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. తిరుమలగిరిలో బౌండరీల సమస్యను పరిష్కరించామని, ఇదేమాదిరి రాష్ట్రవ్యాప్తంగా హక్కుల సమస్య పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేటలోని 1458 సర్వే నంబరులో 2,789 ఎకరాల విస్తీర్ణం ఉంది. దీనిలో 621 మంది రైతులు సాగులో ఉండగా ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దుల సమస్య కారణంగా ఏటా వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. అశ్వారావుపేట మండలంలోని కన్నాయిగూడెంలోని 152 సర్వే నంబరులో ఉన్న మూడు వేల ఎకరాల్లోనూ ఇదే స్థితి తలెత్తింది.

బాసర ఆర్‌జీయూకేటీలో ముగిసిన జాతీయ స్థాయి క్వాంటం సదస్సు

- విశ్వవిద్యాలయానికి ?40 లక్షల విలువైన సాఫ్ట్‌వేర్ విరాళం
- 40 మంది విద్యార్థులకు ఉచితంగా సర్టిఫికేషన్ కోర్సు
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వీసీ ఆదేశం
- అతిథులు, నిర్వాహకులకు ఘన సత్కారం



(బాసర), నవంబర్ 7: బాసరలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాల యం (ఆర్‌జీయూకేటీ) మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఐఐటీఎమ్ సి-డాట్ సంజ్ఞ టెక్నాలజీస్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో నిర్వహించిన మూడు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) విజయవంతంగా ముగిసింది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని మెకానికల్ బిల్డింగ్, మెకానికల్ డిజైన్ అండ్ సిమ్యులేషన్ ల్యాబ్‌లో “క్వాంటం కమ్యూనికేషన్స్ అండ్ అప్లికేషన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీలో అభివృద్ధి చెందుతున్న ధోరణులు” అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. తెలంగాణ ప్రాంతంలో క్వాంటం విద్య, పరిశోధన, పారిశ్రామిక సహకారానికి విశ్వవిద్యాలయాన్ని ఒక ముఖ్యమైన కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఈ కార్యక్రమం కీలకమైలురాయిగా నిలిచింది.పరిశోధనలకు పెద్దపీట కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఐఐటీఎమ్ సి-డాట్ సంజ్ఞ టెక్నాలజీస్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ రవీంద్ర బార్లింగే ఆన్‌లైన్ ద్వారా ప్రసంగించారు. క్వాంటం ల్యాబ్‌ల స్థాపన, విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ఫెలోషిప్‌లు, ప్రాజెక్ట్ ఫండింగ్ మరియు ఉమ్మడి ఆర్ అండ్ డి పరిశోధన అవకాశాల గురించి ఆయన వివరించారు.రూ. 40 లక్షల విలువైన సాఫ్ట్‌వేర్ అందజేత ఇదే క్రమంలో క్వాక్లెర్‌వాయన్స్ క్వాంటం ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ కల్నల్ (రిటైర్డ్) సాయి శంకర్ పి మాట్లాడుతూ.. సుమారు 40 లక్షల రూపాయల విలువైన 40 అడ్వాన్స్‌డ్ క్వాంటం టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ లైసెన్సులను విశ్వవిద్యాలయానికి ఉచితంగా అందజేశారు. వీటి ఆధారంగా ఎంపిక చేసిన 40 మంది విద్యార్థులకు ఆరు నెలల క్వాంటం టెక్నాలజీ సర్టిఫికేషన్ కోర్సును పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.సాంకేతికతకు అనుగుణంగా విద్యాసంస్థలు మారాలి:వీసీ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్‌ముగింపు కార్యక్రమంలో ఆర్‌జీయూకేటీ బాసర వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ ప్రతినిధి డాక్టర్ కె. మహేష్, వారి బృందం వహించిన చొరవను ఆయన అభినందించారు. వేగంగా మారుతున్న భవిష్యత్ సాంకేతికతలకు అనుగుణంగా విద్యా సంస్థలు అడుగులు వేయడం ఎంతో అవసర మని నొక్కి చెప్పారు. విశ్వవిద్యాలయంలో క్వాంటం టెక్నాలజీకి ప్రత్యేక ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’ ఏర్పాటుకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని అకాడమిక్ అడ్మినిస్ట్రేషన్‌ను ఆదేశించారు.ఘనంగా సత్కారం – కృతజ్ఞతలు కార్యక్రమ ముగింపులో భాగంగా అతిథులను, నిర్వాహకులను విశ్వవిద్యాలయ వర్గాలు ఘనంగా సత్కరించాయి.ఈ ఎఫ్‌డీపీ విజయవంతానికి సహకరించిన ఐఐటీఎమ్ సి-డాట్ సంజ్ఞ టెక్నాలజీస్ ఫౌండేషన్, నిర్మల్ జిల్లా కలెక్టర్, క్వాక్లెర్‌వాయన్స్ క్వాంటం ల్యాబ్స్ యాజమాన్యానికి ఆర్‌జీయూకేటీ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమానికి ఎఫ్‌డీపీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. మహేష్, కో-కోఆర్డినేటర్ జి. నాగరాజు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి చరణ్ రెడ్డి సమన్వయకర్తలుగా వ్యవహరించగా, మెకానికల్ విభాగ అధ్యాపకులు, విశ్వవిద్యాలయ పరిపాలన వర్గం పూర్తి సహకారం అందించారు.

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సిబ్బంది సంక్షేమమే ధ్యేయం: నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

- వీక్లీ పరేడ్‌లో సిబ్బందికి ఫిట్‌నెస్ పాఠాలు..జూమ్ కాన్ఫరెన్స్‌లో కేసుల సత్వర పరిష్కారానికి ఆదేశాలు



(నిర్మల్), నవంబర్ 07: నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల జిల్లాలో శాంతిభద్రతల పరి రక్షణ, కేసుల సత్వర పరిష్కారం మరియు పోలీ స్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా కీలక ఆదేశా లు జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా డిపీ ఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన వీక్లీ పరేడ్‌లో ఆమె పాల్గొనడంతో పాటు, పోలీస్ అధికారు లతో ప్రత్యేక జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు.పోలీస్ విధులకు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం అవసరం నిర్మల్ జిల్లా డిపీఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన వీక్లీ పరేడ్‌లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల పాల్గొని పోలీస్ సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్డ్ డ్రిల్, స్వార్డ్ డ్రిల్‌ను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలీస్ విధులు సమర్థవంతంగా నిర్వహించాలంటే క్రమశిక్షణతో పాటు శారీరక, మానసిక దృఢత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విధులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యక్తిగత లేదా విధులకు సంబంధించిన సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విధులతో పాటు కుటుంబానికి కూడా సమయం కేటాయిస్తూ మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని సిబ్బందికి హితవు పలికారు.పెండింగ్ కేసులు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి అనంతరం ఎస్పీ కార్యాలయం నుంచి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ఓలు, సైబర్ వారియర్స్‌తో ఎస్పీ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నమోదైన సైబర్ నేరాలకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా ఈ-పెట్టీ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,ఏ కేసుకు కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచవద్దని స్పష్టం చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించిన డీడీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయవద్దని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల కేసులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, సీఐలు కృష్ణ, మల్లేష్, ఎస్సైలు లింబాద్రి, అశోక్, ముత్యం, మహిళా ఎస్సై శ్రావణితో పాటు డీసీఆర్‌బీ, ఐటీ కోర్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



పాంటింగ్ రికార్డు బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ!

న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు.. ఏడడుగుల ఇన్నింగ్స్‌తోనే చరిత్ర సృష్టించిన రన్‌మెషీన్



న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును అధిగమించి, వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన రెండో వన్డేలో కోహ్లీ కేవలం 7 పరుగులే చేసినప్పటికీ చారిత్రక ఘనత సాధించాడు. **1,978 పరుగులతో అగ్రస్థానం**ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ, రికీ పాంటింగ్ చెరో 1,971 పరుగులతో సమానంగా ఉన్నారు. రెండో వన్డేలో కోహ్లీ ఒక పరుగు సాధించగానే పాంటింగ్ రికార్డును అధిగమించాడు. న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు 38 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 1,978 పరుగులు సాధించాడు. ఇందులో ఏడు సెంచరీలు, 11 అర్ధసెంచరీలు ఉన్నాయి. 56.51 సగటుతో అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తున్నాడు. **పాంటింగ్, సచిన్‌ను వెనక్కి నెట్టి..**న్యూజిలాండ్‌పై అత్యధిక వన్డే పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. రికీ పాంటింగ్ 1,971 పరుగులతో రెండో స్థానంలో ఉండగా, భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ 1,750 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. కుమార సంగక్కర (1,568), సనత్ జయసూర్య (1,519), జాక్వెస్ కలిస్ (1,449) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. **రికార్డు సాధించినా.. స్వల్ప స్కోరుకే ఔట్** రెండో వన్డేలో భారత్ 135 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగింది. కోహ్లీ క్రీజులోకి వచ్చిన వెంటనే బౌండరీ బాది రికార్డు అందుకున్నాడు. అయితే ఎక్కువసేపు నిలవలేక ఏడు బంతుల్లో ఒక ఫోర్‌తో ఏడు పరుగులు చేసి జాకబ్ డఫీ బౌలింగ్‌లో విల్ యంగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకుముందు తొలి వన్డేలో కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులు చేసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. **మరో రికార్డుపై కోహ్లీ కన్ను** న్యూజిలాండ్‌పై అత్యధిక వన్డే పరుగుల రికార్డుతో పాటు అత్యధిక సెంచరీల ఘనత కూడా కోహ్లీ పేరిటే ఉంది. ఈ జట్టుపై ఇప్పటికే ఏడు వన్డే శతకాలు సాధించాడు. రాబోయే మ్యాచ్‌ల్లో మరిన్ని పరుగులు సాధించి తన రికార్డును మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. మరోసారి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచ క్రికెట్‌లో ప్రత్యేక స్థానాన్ని చాటుకున్నాడు విరాట్ కోహ్లీ.

చెలరేగుతున్న భారత పేసర్లు.. విజయ రహస్యం చెప్పిన మోర్నీ మోర్కెల్!



ప్రతి బౌలర్‌కు ప్రత్యేక శిక్షణ.. వ్యక్తిగత సూచనలతో అద్భుత ఫలితాలు..

న్యూజిలాండ్ పర్యటనపై ప్రత్యేక వ్యూహాలు

భారత క్రికెట్ జట్టు పేస్ బౌలింగ్ విభాగం అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత పేసర్లు ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ విజయాల వెనుక ఉన్న అసలు రహస్యాన్ని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వెల్లడించాడు. జట్టులోని ప్రతి బౌలర్‌కు ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉంటాయని, అందుకే అందరికీ ఒకే విధమైన సూచనలు ఇవ్వకుండా వ్యక్తిగతంగా మాట్లాడి అవసరమైన సలహాలు ఇస్తున్నామని తెలిపాడు. **ప్రతి బౌలర్‌కు ప్రత్యేక ప్రణాళిక**శిక్షణ సమయంలో, వార్మప్ సెషన్లలో ఒక్కో బౌలర్‌తో విడివిడిగా మాట్లాడటానికి ప్రాధాన్యం ఇస్తానని మోర్కెల్ వివరించాడు. జట్టుగా సమావేశమై మ్యాచ్‌లో ఎదురయ్యే పరిస్థితులపై చర్చిస్తామని, అనంతరం ప్రతి ఆటగాడి సామర్థ్యానికి అనుగుణంగా సూచనలు అందిస్తామని చెప్పాడు. బౌలర్లకు తమ ఆటపై మంచి అవగాహన ఉందని, చిన్న చిన్న అంశాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడమే తమ బాధ్యతని పేర్కొన్నాడు. **సుదీర్ఘ పర్యటనకు పక్కా ప్రణాళిక**ఒక నెల వ్యవధిలోనే భారత జట్టు 12 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాల్సి ఉందని మోర్కెల్ తెలిపాడు. ఇందులో 10 పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు, రెండు టెస్టులు ఉన్నాయి. ఇలాంటి సుదీర్ఘ పర్యటనల్లో బౌలర్లను సమర్థంగా ఉపయోగించుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నాడు. విదేశీ గడ్డపై భారత్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేకపోయిందని, న్యూజిలాండ్ పర్యటనలో మెరుగైన ప్రదర్శన చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించాడు. **పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్** న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ ఈడెన్ పార్క్ మైదానంలో బౌండరీల కొలతలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో బౌలర్లు మైదాన కొలతల గురించి ఆందోళన చెందకుండా తమ ప్రణాళికలపై దృష్టి పెట్టాలని సూచించినట్లు మోర్కెల్ చెప్పాడు. పిచ్, వాతావరణం, ఫీల్డింగ్ అమరికలను అంచనా వేసి సరైన ప్రాంతాల్లో బంతులు వేయడం విజయానికి కీలకమని వివరించాడు. భారత బౌలర్లు పరిస్థితులకు చక్కగా అలవాటు పడి తమ వ్యూహాలను సమర్థంగా అమలు చేస్తున్నారని ప్రశంసించాడు. సమష్టి కృషి, వ్యక్తిగత శిక్షణ, పక్కా ప్రణాళికలే భారత పేస్ బౌలింగ్ విజయానికి ప్రధాన కారణాలని మోర్కెల్ అభిప్రాయపడ్డాడు.

బాల్ ట్యాంపరింగ్ వివాదంపై ఉస్మాన్ ఖవాజా సంచలన వ్యాఖ్యలు!

- 2018 శాండ్‌పేపర్ ఉదంతంలో జట్టు మొత్తానికి తెలుసు.. ముగ్గురిపైనే నింద మోపారని వెల్లడి



ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 శాండ్‌పేపర్ వివాదంపై మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా సంచలన ఆరోపణలు చేశాడు. దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన టెస్టులో బంతి ఆకారాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్ ఉపయోగించిన ఘటనలో ఆస్ట్రేలియా జట్టు మొత్తానికి తెలిసిన విషయమేనని పేర్కొన్నాడు. కేవలం బ్యాటర్లు, బౌలర్లు మాత్రమే కాకుండా సహాయక సిబ్బందికి కూడా ఈ విషయం తెలుసని తన తాజా ఆత్మకథ లిసబ్రిల్లిలో వెల్లడించినట్లు తెలిపాడు. **ముందు టెస్టులోనూ శాండ్‌పేపర్ వాడకం!**2018లో దక్షిణాఫ్రికా పర్యటన సందర్భంగా పోర్ట్ ఎలిజబెత్‌లో జరిగిన రెండో టెస్టులోనే బంతి స్వభావాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్ ఉపయోగించాలనే చర్చ జరిగిందని ఖవాజా వెల్లడించాడు. ఆ సమయంలో బంతిని స్వింగ్ చేయించేందుకు వివిధ మార్గాలపై జట్టు సభ్యులు చర్చించారని, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్ స్వయంగా శాండ్‌పేపర్ ఉపయోగించేందుకు ముందుకొచ్చాడని పేర్కొన్నాడు. అనంతరం కేప్‌టౌన్ టెస్టులో బెన్‌క్రాఫ్ట్ శాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతున్న దృశ్యాలు కెమెరాలకు చిక్కడంతో ఈ వివాదం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. **ముగ్గురిపైనే చర్యలు.. ఖవాజా ప్రశ్నలు**ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించిన విచారణలో అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లకే ప్రధాన బాధ్యత ఉందని తేల్చింది. స్మిత్, వార్నర్‌లపై ఏడాది నిషేధం విధించగా, బెన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిది నెలల నిషేధం విధించింది. అయితే జట్టు మొత్తానికి బాధ్యత ఉందని తాను అప్పుడే చెప్పానని ఖవాజా పేర్కొన్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ సమష్టిగా బాధ్యత తీసుకోవాలని సూచించినా, చివరకు ముగ్గురిపైనే నింద పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. **విచారణలో తనను ఎందుకు పిలవలేదు?**కేప్‌టౌన్ టెస్టులో బెన్‌క్రాఫ్ట్ పక్కనే కూర్చున్నప్పటికీ క్రికెట్ ఆస్ట్రేలియా విచారణ అధికారులు తనను ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని ఖవాజా వెల్లడించాడు. తనకు తెలిసిన విషయాలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణకు పిలవకుండానే శిక్షలు ఖరారు చేశారని పేర్కొన్నాడు. ఎనిమిదేళ్ల తర్వాత కూడా అసలు విషయాలు బయటకు రాకపోవడంతో ఇప్పుడు మాట్లాడాల్సి వచ్చిందని తెలిపాడు. **క్రికెట్ ఆస్ట్రేలియా స్పందన**ఖవాజా ఆరోపణలపై క్రికెట్ ఆస్ట్రేలియా స్పందిస్తూ, 2018లో నిర్వహించిన విచారణ ఫలితాలపై తమకు ఇప్పటికీ విశ్వాసం ఉందని ప్రకటించింది. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని పరిశీలించామని, కొత్త ఆధారాలు అందితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. మరోవైపు అప్పటి ఆస్ట్రేలియా కోచ్ డారెన్ లెమన్ కూడా జట్టులోని అందరికీ ఈ విషయం తెలుసన్న ఖవాజా వాదనతో విభేదించాడు. ఎనిమిదేళ్ల క్రితం ముగిసినట్లు భావించిన శాండ్‌పేపర్ వివాదం ఖవాజా తాజా వ్యాఖ్యలతో మరోసారి క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. అసలు ఆ ఘటనలో ఎంతమందికి భాగస్వామ్యం ఉంది? విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయా? అన్న ప్రశ్నలు మళ్లీ తెరపైకి వచ్చాయి.

న్యూజిలాండ్‌తో టెస్టుకు రిషభ్ పంత్ రెడీ!

- గాయం నుంచి కోలుకున్న టీమిండియా వికెట్ కీపర్.. తొలి టెస్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం



టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్ న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. ఇటీవల ఇరానీ కప్ సందర్భంగా ఎడమ వైపు కండరాల గాయానికి గురైన పంత్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చికిత్స, పునరావాస శిక్షణ పొందుతున్నాడు. **నెట్స్‌లో బ్యాటింగ్ సాధన**గాయం నుంచి కోలుకుంటున్న పంత్ ఇటీవల నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. దీంతో అతడు త్వరలోనే పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 9న ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నట్లు సమాచారం. అందులో ఉత్తీర్ణుడైతే న్యూజిలాండ్‌కు బయలుదేరనున్నాడు. **నవంబర్ 19 నుంచి తొలి టెస్టు**భారత్, న్యూజిలాండ్ మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. తొలి టెస్టు నవంబర్ 19 నుంచి వెల్లింగ్టన్‌లో ప్రారంభం కానుంది. పంత్ అందుబాటులోకి వస్తే భారత జట్టు బ్యాటింగ్‌తోపాటు వికెట్ కీపింగ్ విభాగానికి బలం చేకూరనుంది. అయితే తుది నిర్ణయం ఫిట్‌నెస్ పరీక్ష అనంతరమే వెలువడనుంది.

జనవరి 23న నీరజ్‌పెటిస్ బాక్సింగ్ సమరం



భారత్ వేదికగా వచ్చే ఏడాది జనవరి 23న స్టార్ బాక్సర్ నీరజ్ గోయట్, యూఎఫ్‌సీ మాజీ ఛాంపియన్ ఆంథోనీ 'షోటైమ్' పెటిస్ తలపడనున్నారు. ఆరు రౌండ్ల సూపర్ వెల్టర్‌వెయిట్ విభాగంలో ఈ పోటీ జరగనుంది. హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై నగరాలు ఆతిథ్యం కోసం పోటీలో ఉన్నాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఇద్దరు బాక్సర్లు తొలిసారి ముఖాముఖిగా కలుసుకున్నారు. ఎంవీపీ సహ వ్యవస్థాపకుడు జేక్ పాల్ వీడియో సందేశంలో చెన్నైలో పోటీ నిర్వహించాలని ఆకాంక్షించారు.

న్యూజిలాండ్ 134 పరుగులకే ఆలౌట్

- **గుర్నూర్ బ్రార్‌కు నాలుగు వికెట్లు**
- **వర్షం కారణంగా డీఎల్ఎస్ పద్ధతిలో భారత్‌కు 4 పరుగుల విజయం**



హైదరాబాద్: న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో జరిగిన రెండో వన్డేలో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్ 47 ఓవర్లకు కుదించారు. తొలుత టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి కివీస్‌ను 41 ఓవర్లలో 134 పరుగులకే కట్టడి చేశారు. డారిల్ మిచెల్ (55) అర్ధశతకంతో రాణించగా, మిగతా బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా, అర్ష్‌దీప్ సింగ్, ఆకిబ్ నబీ కీలక వికెట్లు పడగొట్టారు. 135 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. శుభ్‌మన్ గిల్ పరుగులేమీ చేయకుండా వెనుదిరగగా, విరాట్ కోహ్లీ ఏడు పరుగులకే ఔటయ్యాడు. రోహిత్ శర్మ 23 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వరుసగా వికెట్లు పడటంతో భారత్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో కేఎల్ రాహుల్ (26) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే 26 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసిన దశలో వర్షం మళ్లీ అంతరాయం కలిగించింది. అప్పటికి భారత్ డీఎల్ఎస్ పద్ధతిలో నిర్దేశిత పార స్కోరు 109 పరుగులకంటే నాలుగు పరుగులు ముందుంది. వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ కొనసాగించడం సాధ్యం కాలేదు. దీంతో డీఎల్ఎస్ నిబంధనల ప్రకారం భారత్ నాలుగు పరుగుల తేడాతో విజేతగా నిలిచింది

చిరంజీవి 'కాకా'పై పుకార్లకు చెక్..

సంక్రాంతికి రిలీజ్ పక్కా: కోన వెంకట్



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కాకా' విడుదలపై గత కొద్దిరోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ప్రముఖ రచయిత కోన వెంకట్ తనదైన శైలిలో తెరదించారు. సినిమా సంక్రాంతికి రావడం లేదంటూ వస్తున్న వదంతులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ ఘాటైన పోస్ట్ చేశారు.""కాకా' సినిమాపై వస్తున్న అన్ని పుకార్లకు, నిరాధార కథనాలకు ఇక సెలవు. మిమ్మల్ని నిరాశపరుస్తున్నందుకు క్షమించండి, కానీ మేము జనవరి 13న ల్యాండ్ అవుతున్నాం. సంక్రాంతికి 'కాకా' వస్తున్నాడు, అసలైన పండగ తెస్తున్నాడు" అని కోన వెంకట్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఒక్క ప్రకటనతో సినిమా విడుదల తేదీపై ఉన్న అనుమానాలకు ఆయన పూర్తిస్థాయిలో చెక్ పెట్టారు. చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ సారథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రబృందం ఒకేసారి చిత్రీకరణ, డబ్బింగ్ పనులను సమాంతరంగా జరుపుతూ సినిమాను వేగంగా పూర్తి చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను కూడా పంచుకుని, పనులు ఎంత వేగంగా సాగుతున్నాయో తెలియజేసింది.

వచ్చే ఏడాది సంక్రాంతి బరి హోరాహోరీగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వెంకటేశ్, కల్యాణ్ రామ్ నటిస్తున్న చిత్రాన్ని అనిల్ రావిపూడి దర్శకత్వంలో జనవరి 12న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు సూపర్ స్టార్ రజినీకాంత్ 'ధర్మన్' సినిమాతో పాటు మరికొన్ని చిత్రాలు కూడా ఇదే పండక్కి పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో 'కాకా' రాకను చిత్రబృందం ధృవీకరించడం ఇండస్ట్రీలో ఆసక్తిని రేకెత్తిస్తోంది





'రామాయణ'పై రకుల్ ప్రీత్ సింగ్ భావోద్వేగం

బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన 'రామాయణ' చిత్రం నవంబర్ 6న విడుదలై మంచి ప్రేక్షకాదరణ పొందుతోంది. ఈ సినిమాలో కీలకమైన శూర్పణఖ పాత్రను నటి రకుల్ ప్రీత్ సింగ్ పోషించారు. తాజాగా ఈ పాత్రలో నటించడంపై తన అనుభవాలను, సంతోషాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు."శూర్పణఖ పాత్ర పోషించడం నా జీవితంలో ఒక ప్రత్యేకమైన ప్రయాణం. భారతీయ సంస్కృతిలో భాగమైన రామాయణాన్ని ఇంత భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరించడం అద్భుతమైన అనుభూతినిచ్చింది" అని రకుల్ పేర్కొన్నారు. ఈ గొప్ప ఆలోచనను కార్యరూపంలో పెట్టిన దర్శకుడు నితీశ్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రాకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచానికి భారత్ నుంచి ఓ అద్భుతమైన చిత్రాన్ని అందించాలన్న వారి తపన తనకు స్ఫూర్తినిచ్చిందని వివరించారు. ఈ సినిమాలో తన సహనటులైన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, రవిదూబే, కాజల్ అగర్వాల్‌తో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా, రోజూ నాలుగు గంటల పాటు శ్రమించి తనను శూర్పణఖగా సిద్ధం చేసిన కాస్ట్యూమ్ బృందాల కృషిని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదని, ఒక భారతీయురాలిగా తాను ఎంతో గర్వపడే క్షణం అని రకుల్ తన పోస్టులో ఉద్వేగంగా రాసుకొచ్చారు.

కీరవాణి ఇంట శుభకార్యం..

ఘనంగా కుమారుడి నిశ్చితార్థం!



టాలీవుడ్‌లో మరోసారి పెళ్లి బాజాలు మోగబోతున్నాయి. ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి కుటుంబంలో శుభకార్యం జరిగింది. ఆయన పెద్ద కుమారుడు, యువ గాయకుడు, సంగీత దర్శకుడు కాలభైరవ వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. 'బలగం' సినిమాతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ హీరోయిన్ కావ్య కల్యాణ్‌రామ్‌తో ఆయన నిశ్చితార్థం జరిగింది. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ వేడుకను నిరాడంబరంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నిశ్చితార్థ వేడుకకు ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, ఆయన భార్య రమా రాజమౌళి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. సంప్రదాయ దుస్తుల్లో కాలభైరవ, కావ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంతో ప్రైవేట్‌గా జరిగిన ఈ వేడుకకు సంబంధించిన చిత్రాలు బయటకు రావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాలభైరవ తన తండ్రి బాటలో సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టి గాయకుడిగా, సంగీత దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. మరోవైపు కావ్య కల్యాణ్‌రామ్ బాలనటిగా కెరీర్ ప్రారంభించి, 'మసూద', 'బలగం' వంటి చిత్రాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ముఖ్యంగా 'బలగం' చిత్రంలోని ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇరు కుటుంబాల అంగీకారంతో జరగనున్న వీరి వివాహాన్ని డిసెంబర్‌లో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తేదీ, వేదిక వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన ప్రేయసితో నిశ్చితార్థం చేసుకున్నారు. హీరో తేజ సజ్జా కూడా త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు కాలభైరవ, కావ్యల పెళ్లి వార్తతో టాలీవుడ్‌లో పెళ్లిళ్ల సందడి నెలకొంది.

సురేఖ వాణి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్..

ప్రైవేట్ కంటెంట్ వైరల్ కావడంతో నటి ఆగ్రహం!



ప్రముఖ తెలుగు నటి సురేఖ వాణి సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్‌కు గురైంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను హ్యాక్ చేసిన కొందరు దుండగులు, ఆమెకు సంబంధించిన వ్యక్తిగత కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడంతో ఈ విషయం కలకలం రేపింది. ఈ అనూహ్య పరిణామంపై సురేఖ వాణి తీవ్రంగా స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. తన సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయిందని, దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు తన ప్రైవేట్ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వ్యూస్, లైక్స్ కోసం బాధ్యతారహితంగా ప్రవర్తించవద్దని మీడియా సంస్థలకు, యూట్యూబ్ ఛానెళ్లకు, మీమ్ పేజీలకు ఆమె సూచించారు. తన వ్యక్తిగత కంటెంట్‌ను షేర్ చేయడం లేదా రీపోస్ట్ చేయడం వెంటనే ఆపేయాలని స్పష్టం చేశారు. ఇది తన వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన సున్నితమైన విషయమని, దీన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని సురేఖ వాణి స్పష్టం చేశారు. తన హెచ్చరికలను బేఖాతరు చేసి ఎవరైనా ప్రైవేట్ కంటెంట్‌ను ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు సదరు కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని, తన ప్రైవసీని గౌరవించాలని ఆమె అందరికీ విజ్ఞప్తి చేశారు.

పదేళ్ల వయసులోనే గొప్పగా ఊహించుకున్నా..



ప్రముఖ మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో.. అద్భుతమైన నటనతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ విపరీతమైన ప్రజాధారణ సొంతం చేసుకుంది . మలయాళం ప్రేమమ్ సినిమాతో ఇటు తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించిన ఈమె.. తొలిసారి త్రివిక్రమ్ దర్శకత్వంలో సమంత, నితిన్ కాంబినేషన్లో వచ్చిన 'అ ఆ' చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటించి, తన అద్భుతమైన నటనతో ఆడియన్స్ లో అటెన్షన్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా నటించిన 'శతమానం భవతి' సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అనుపమ. ూశ్రీంశీ =ఝుఎ – 'వారణాసి' చేస్తూ ఈ ప్రయోగం ఎందుకు పీసీ? ఆ తర్వాత పలు చిత్రాలు చేసినా ఈమెకు పెద్దగా సక్సెస్ రాకపోవడంతో కొంతకాలం ఇండస్ట్రీకి బ్రేక్ ఇచ్చి.. మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రీ ఎంట్రీలో భాగంగా గ్లామర్ తో ఆకట్టుకోవడమే కాకుండా బోల్డ్ పాత్రలు కూడా చేసి మెప్పించింది అనుపమ. అలాంటి ఈమె ఇటీవల కిష్కింధపురి, పరదా, బైసన్ వంటి చిత్రాలలో నటించింది. సాధారణంగా ఇన్ని రోజులు రూమర్స్ కి దూరంగా ఉన్న అనుపమ పరమేశ్వరన్.. బైసన్ సినిమా సమయంలోనే ఆ చిత్ర హీరో, ప్రముఖ హీరో కొడుకు, యంగ్ హీరోతో ప్రేమలో పడినట్లు, ఆ తర్వాత ఏమైందో తెలియదు కానీ ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. అయితే ఆ రూమర్లపై అనుపమ పరమేశ్వరన్ స్పందించలేదు. కానీ తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రెండేళ్ల పాటు తాను టాక్సిక్ రిలేషన్ లో ఉన్నాను అని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రేమ అంటే ఒకరి స్వతంత్రాన్ని లాగేసుకోవడం కాదు అని చెప్పిన అనుపమ.. రెండేళ్లపాటు తాను నరకం చూసానని చెప్పుకొచ్చింది. అంతేకాదు తాను ప్రేమలో పడకముందు పెళ్లి చేసుకొని,చాలామంది పిల్లలను కణాలని కలలు కన్నట్లు చెప్పుకొచ్చిన ఈమె.. అతడితో రిలేషన్ బ్రేకప్ తర్వాత అసలు ప్రేమ, పెళ్లి , పిల్లలు అంటేనే భయమేస్తోంది అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మె.. ఇటీవలే క్రేజీ కల్యాణం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే ఇప్పుడు మరోసారి శర్వానంద్ తో కలిసి భోగి సినిమాలో నటిస్తోంది. ఇదిలా ఉండగా.. అనుపమ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం తన సినిమా షూటింగ్ లతో బిజీగా ఉంటూనే .. ఇటు ఖాళీ సమయం దొరికితే చాలు పలు రీల్స్ చేస్తూ సందడి చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా షేర్ చేసిన ఒక వీడియో సోషల్ మీడియాలో ఆకట్టుకుంటుంది. అద్భుతం ఆవిష్కారం సూర్య, భూమిక కాంబినేషన్లో వచ్చిన నువ్వు నేను ప్రేమ సినిమాలోని "ప్రేమించే ప్రేమవా" అనే మ్యూజిక్ ను షేర్ చేస్తూ.. ఒక గేటు పట్టుకొని సరదాగా ఆ మ్యూజిక్ ని ఫీల్ అవుతున్నట్లు ఆ వీడియోని షేర్ చేసింది. పైగా ఈ వీడియోకి క్యాప్షన్ గా.."పదేళ్ల వయసులోనే నేను, సన్ మ్యూజిక్ కి అతుక్కుపోయి.. ఈ పాటను పదేపదే వింటూ ప్రేమ, శృంగారం ఎలా ఉంటాయో ఊహించుకొనే దాన్ని" అంటూ చెప్పుకొచ్చింది . మొత్తానికైతే ఈ క్యాప్షన్ కాస్త వైరల్ కావడంతో ఇది చూసిన నెటిజన్స్.. పదేళ్ల వయసులోనే ఎన్నో ఊహించుకున్న ఈమె.. ఇప్పుడు యుక్త వయసుకు వచ్చాక అతడి కారణంగా ప్రేమ అంటేనే భయపడే స్టేజ్ కి చేరుకుందా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అనుపమ షేర్ చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com